RNI TELTEL 2024/90138

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




హైదరాబాద్ । మేడ్చల్ । రంగారెడ్డి । మహబూబాద్ । కరీంనగర్ । అదిలాబాద్ । మెదక్ । వరంగల్ । ఖమ్మం । నిజామాబాద్ । నల్లగొండ । భద్రాద్రి కొత్తగూడెం

ప్రధాన సంపాదకులు : కురిమిళ్ల చంద్రశేఖర్ గౌడ్

బుధవారం 08 - ఏప్రిల్ - 2026 | సంపుటి : 05 | సంచిక : 0 21 | పేజీలు : 8 | వెల - 5

CIRCULATED IN HYDERABAD | MEDCHAL MALKAJGIRI | RANGAREDDY |KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | YADADRI BHUVANAGIRI | NALGONDA | NIZAMABAD | WARANGAL | MAHABUBABAD | MEDAK | ADILABAD | RANGAREDDY

CHIEF EDITOR: KURIMILLA CHANDRA SHEKAR GOUD

Wednesday 08 - 04 - 2026 | VALLUM - 5 | ISSUE 0 21 | PAGES - 8 | RS 5 /

## యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు



### యూరియాను శాస్త్రీయంగా వాడాలి

**అధిక వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది - మంత్రి తుమ్మల**

దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు.

## 2 లక్షలు లంచం తీసుకుంటూ.. పట్టుబడిన ఆర్జీఐఏ ఔట్ పోస్టు సీఐ, ఎస్సై

నకిలీ పాస్‌పోర్ట్ కేసులో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్జీఐఏ) ఔట్‌పోస్టు పోలీస్ స్టేషన్ సీఐ సంపతి కనకయ్య, ఎస్సై శ్రీధర్ రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన ఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమా ర్ తెలిపిన వివరాల ప్రకారం... ఓ కేరళ వాసి నకిలీ పాస్‌పోర్టుపై కొన్ని రోజుల క్రితం ఔట్‌పోస్టు పీఎసలో కేసు నమోదైంది. సీఐ, ఎస్ఐలు రూ.15 లక్షలు ఇవ్వాలని నిందితుడిని డిమాండ్ చేశారు. లేదంటే మీ ఇంట్లో వాళ్ల పేరు చార్జిషీట్‌లో చేర్చుతామని బెదిరించారు. దీంతో నిందితుడు రూ.5 లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. ముందుగా రూ.2 లక్షలు ఇస్తానని చెప్పి.. మంగళవారం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఔట్‌పోస్టు పీఎసలో సీఐ, ఎస్సైలు అతని నుంచి రూ.2 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ డీఎ స్పీ ఆధ్వర్యంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## ఆటోల ఎల్పీజీకి కొరత రాకూడదు

**ఎల్పీజి సరఫరా కంపెనీతో కమిషనర్ సమీక్ష**

ఆటో ఎల్పీజీ తెప్పించి బంకుల్లో ఎక్కడా కొరత లేకుండా చూడాలని కంపెనీలకు తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గత వారం రోజులుగా కంపెనీలు మంచి పనితీరు కనబరిచాయని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆటో ఎల్పీజీ సరఫరా చేసే



ప్రైవేట్ మార్కెటింగ్ కంపెనీలతో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.

## ఏసీబీకి చిక్కిన వ్యవసాయ వర్సిటీ అసోసియేట్ డీన్

**ఓ విత్తన సంస్థకు లైసెన్స్ మంజూరు కోసం గోవర్ధన్ రూ.లక్ష డిమాండ్**

**డబ్బు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు**

**ఆయన ఇంట్లోనూ ఏసీబీ తనిఖీలు**

**14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్**



రాజేంద్రనగర్‌లో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ గోవర్ధన్ ఏసీబీ వలకు చిక్కారు. ఒక విత్తన కంపెనీకి లైసెన్సు మంజూరు చే సేందుకుగాను

## 'నాలుగు స్తంభాలాట'కు చెక్!

- గ్రూపులు, విభేదాలకు ముగింపు పలకాలని నిర్ణయం
- పాత, కొత్త పార్టీ నేతలను ఏకతాటిపైకి తేవాలని భావన
- ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ప్రత్యేక కార్యాచరణకు రెడీ
- మునిసిపల్ ఫలితాలపై హస్తినకు పార్టీ ముఖ్య నేతల నివేదిక
- పేలవ ఫలితాలకు కొందరు సీనియర్లే కారణమని స్పష్టీకరణ
- మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో పొత్తుపైనా సీరియస్
- సంస్థాగత ప్రధాన కార్యదర్శి వైఖరిపై పలువురు నేతల అసంతృప్తి

# విజయన్, మోడీ మంచి మిత్రులు

- రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్
- కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది
- ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు



కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# నేటి నుంచి ఆర్టిజన్ల సమ్మె!



**తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జేఏసీ ప్రకటన - సమ్మె చేస్తే చర్యలు - విద్యుత్ సంస్థల తీవ్ర హెచ్చరిక**

తమ సమస్యలు, న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయీస్ జేఏసీ (టీవీఏఈజేఏసీ) కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న 19వేల మంది ఆర్టిజన్లు బుధవారం నుంచి నిరవధిక సమ్మెలోకి వెళు తున్నట్టు మంగళవారం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 19 వేల మంది ఆర్టిజన్లు, 1400 మంది అన్‌స్కిల్డ్ కార్మికులు బుధవారం ఉదయం 9 గంటల నుంచి సమ్మెలో పాల్గొంటారని జేఏసీ కన్వీనర్ సాయిలు, చంద్రారెడ్డి ప్రకటించారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎసఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీస్ రేట్ కార్మికులకు జీవో నం.11 ప్రకారం వేతనాలు కల్పించాలన్నారు. సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. విద్యుత్ సంస్థల్లో ఎస్మా చట్టం అమల్లో ఉం దని, దీన్ని ఉల్లంఘించి, ఎవరైనా సమ్మె చేపడితే వారిపై చట్టపరమైన, శాఖాపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించాయి. సంఘాల డిమాండ్లు పారిశ్రామిక ట్రైబ్యునల్ ముందు ఉన్నాయని,

ఈ నేపథ్యంలో ఇచ్చిన సమ్మె నోటీసు చెల్లుబాటు కాదని దక్షిణ డిస్కమ్(ఎస్పీడీసీఎల్) సీఎండీ జితేష్ వి.పాటిల్, ట్రాన్స్‌కో డైరెక్టర్ వి.శ్రీనివాసులు తెలిపారు.హనుమకొండలో భారీ ధర్నా టీవీఏఈజేఏసీ హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట మంగళవారం భారీ ఎత్తున ధర్నా చేసింది. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ఆర్టిజన్లు, అన్‌మ్యాన్డ్, స్పాట్ బిల్డర్ కార్మికులు పాల్గొన్నారు.

# కేరళలో బీజేపీ 'జీరో సీట్ల పార్టీ'...

**ఆ పార్టీకి ఓటు వేస్తే వృథా: శశిథరూర్ కీలక వ్యాఖ్యలు**



కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీజేపీ ఒక 'జీరో సీట్ల పార్టీ' అని, ప్రస్తుతం అసెంబ్లీలో ఆ పార్టీకి ప్రాతినిధ్యం లేదని ఎద్దేవా చేశారు. ఒకవేళ ఆ పార్టీ అద్భుతం చేసి ఒకటి, రెండు లేదా మూడు సీట్లు గెలిచినా, ప్రభుత్వం ఏర్పాటులో మాత్రం బీజేపీ ఏమాత్రం ప్రభావం చూపలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో తరచూ పర్యటిస్తున్నప్పటికీ, ఆ ప్రభావం రాష్ట్ర ఎన్నికలపై ఉండదని అన్నారు. "ప్రధాని మోదీ ఇక్కడ ముఖ్యమంత్రి కారు కదా అని ప్రజలకు బాగా తెలుసు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి లభించే ఆదరణ, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయించే అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించదు" అని థరూర్ విశ్లేషించారు. ఈ నేపథ్యంలో, వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్డీఎఫ్) ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఓట్లను బీజేపీకి వేసి వృథా చేసుకోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మార్పు కోరుకునేవారు యూడీఎఫ్‌కు ఓటు వేయాలని, తద్వారా బలమైన ప్రభుత్వాన్ని

# కేరళలో ముగిసిన ప్రచార హోరు...

కేరళ అసెంబ్లీ ఎన్నికల హోరాహోరీ ప్రచారానికి మంగళవారం సాయంత్రం 6 గంటలతో తెరపడింది. మూడు వారాలకు పైగా సాగిన ఈ ఉత్కంఠభరిత రాజకీయ యజ్ఞం ముగియడంతో రాష్ట్రమంతా ఇప్పుడు ఏప్రిల్ 9న జరిగే పోలింగ్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ప్రచార పర్వం ముగియడంతో ఇక బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మైకులు మూగబోనున్నాయి. ప్రచారానికి చివరి రోజైన మంగళవారం కేరళ వీధులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్, ఎన్డీఏ కూటములకు చెందిన అభ్యర్థులు, కార్యకర్తలు భారీ రోడ్ షోలు, డప్పు చప్పుళ్లు, రంగురంగుల ఊరేగింపులతో హోరెత్తించారు. తమ అభ్యర్థి గెలవ బోతున్నారన్న ధీమాతో ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు కనిపించడం ఈ చివరి ఘట్టం ప్రత్యేకత. ఇది కేరళ రాజకీయ సంస్కృతికే ప్రత్యేకం అనదగ్గ రీతిలో, ఒక భారీ శక్తి ప్రదర్శనగా నిలిచింది.



# 'నాలుగు స్తంభాలాట'కు చెక్!

రాష్ట్ర పార్టీలో కొనసాగుతున్న 'నాలుగు స్తంభాలాట'కు బీజేపీ జాతీయ నాయకత్వం చెక్ పెట్టబోతోందా? ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల మధ్య కొనసాగుతున్న అంతర్గత విభేదాలను పరిష్కరించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించిందా? కొంత మంది నాయకుల వ్యవహార శైలి పట్ల అసంతృప్తితో ఉందా? వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలంటే సొంత పార్టీ నేతలను ఏకతాటిపైకి తీసుకురావడం ముఖ్యమని భావిస్తోందా? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి ఆ పార్టీలోని అత్యంత విశ్వసనీయ వర్గాలు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ట్రయల్ రన్‌గా భావించిన మున్సిపల్ పోరులో కొన్నిచోట్ల ఆశించిన మేర ఫలితాలు దక్కకపోవడంపై ప్రత్యేక నివేదిక కోరిందని తెలిపాయి. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ అధిష్ఠానం పావులు కదుపుతున్న విషయం తెలిసిందే. అంతర్గత కార్యాచరణతో క్షేత్రస్థాయిలో పట్టు పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో పార్టీ నేతల మధ్య విభేదాలు అధిష్ఠానానికి తలపోటుగా మారాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పార్టీలో కొత్త, పాత అన్న అంశం సీనియర్ నేతల మధ్య విభేదాలకు ప్రధాన కారణమన్న వాదన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. 'కొంతమంది పదవుల కోసం, అధికారం కోసం పార్టీలు మారతారం'టూ మాజీ ఎమ్మెల్యే ఒకరు సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టు పార్టీలో అంతర్గతంగా కలకలం సృష్టించింది. సొంత పార్టీ నేతలపైనే ఇలాంటి పోస్టులు పెట్టడమేమిటనే విమర్శలు వెల్లువెత్తాయి. పార్టీలోని ఓ వర్గం తమపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తోందని ఓ ఎంపీ వాపోయారు. క్రమశిక్షణకు మారు పేరు తమ పార్టీ అని పదే పదే ప్రకటించుకునే జాతీయ నాయకత్వం.. తప్పుడు ప్రచారం చేసిన సొంత పార్టీ వారిపై చర్యలు తీసుకోకపోవడం విస్మయం కలిగిస్తోందని తప్పుబట్టారు అంతేనా.. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లోపించిందన్న అంశాన్ని కొంతమంది నేతలు జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యులు బీజేపీని టార్గెట్ చేసిన సందర్భాల్లో వాటిని సమర్థంగా తిప్పికొట్టలేకపోయారని నివేదించారు. అదే సమయంలో, ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన జాతీయ పార్టీ కీలక నేత ఒకరు ఎంపీలు, ఎమ్మెల్యేలతో భేటీని చివరి నిమిషంలో రద్దు చేసుకున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే, తెలంగాణ బీజేపీలో కొనసాగుతున్న అవాంఛనీయ పరిస్థితిని జాతీయ నాయకత్వం సీరియస్‌గా తీసుకుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కీలక ప్రజా ప్రతినిధుల మధ్య ఆధిపత్య పోరు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మధ్య కొనసాగుతున్న అంతర్గత విభేదాలు పార్టీ పురోగతికి అడ్డంకిగా మారుతున్నాయని గుర్తించిందని వివరించాయి. రాష్ట్ర పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తోందని, క్యాడర్‌కు జోష్ ఇచ్చేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టబోతోందని తెలిపాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించబోతోందని, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణతో రంగంలోకి దిగబోతోందని వివరించాయి. 'కొత్త, పాత అన్న తేడా లేదు. అంతా కమల కుటుంబమే' అన్న నినాదాన్ని మరింత విస్తృతం చేయాలని భావిస్తోందని తెలిపాయి.

**నివేదిక కోరిన జాతీయ నాయకత్వం** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఆశించిన మేర ఫలితాలు సాధించలేకపోయిందన్న అంశం జాతీయ నాయకత్వం గుర్తించిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కొంతమంది సీనియర్ నాయకులు, జిల్లా పార్టీ అధ్యక్షుల వైఖరి పట్ల సీరియస్‌గా ఉందని తెలిపాయి. పార్టీకి సంస్థాగతంగా పట్టున్న చోట్ల కూడా పేలవమైన ఫలితాలకు వారే కారణమని పేర్కొంటూ కొంతమంది ముఖ్య నేతలు హస్తినకు నివేదించినట్లు సమాచారం. దీంతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించిన వారిపై జాతీయ నాయకత్వం ప్రత్యేక నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం.

**పార్టీ కార్యక్రమాలపై అభయ్ పాటిల్ సమీక్ష** పార్టీలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై రాష్ట్ర ఇన్‌చార్జి అభయ్ పాటిల్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. సంస్థాగత శిక్షణ తరగతులపై ఆరా తీశారు. పార్టీ అధికార ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆయన, జిల్లాల్లో పర్యటించి పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని నిర్దేశించారు.

**సంస్థాగత ప్రధాన కార్యదర్శి వైఖరిపై నేతల అసంతృప్తి**

పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ వైఖరిపైనా కొంతమంది సీనియర్ నాయకులు, జిల్లా పార్టీ ఇన్‌చార్జులు, అధ్యక్షులు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆయన వైఖరిని తప్పుబడుతూ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు కూడా చేసినట్లు సమాచారం. ముఖ్యంగా, పార్టీ పదవుల్లో తమ సిఫారసులను తివారీ బుట్టదాఖలు చేయడంపై ఒకరిద్దరు ఎంపీలు రగిలిపోతున్నారు. 'పార్టీ కోసం రాత్రింబవళ్లు పనిచేస్తున్నాం. ఏ కార్యక్రమం ఇచ్చినా చిత్తశుద్ధితో చేస్తున్నాం. అయినా, సమీక్ష సమావేశంలో అందరినీ ఒకే గాటన కట్టినట్టుగా తివారీ మమ్మల్ని కించపరచడం మాకు అవమానం అనిపించింది' అని పార్టీ సీనియర్ నాయకుడు ఒకరు వాపోయారు. "తివారీకి క్షేత్రస్థాయి పరిస్థితిపై అవగాహన లేదు. తెలుగు భాష అంతకన్నా రాదు. అన్నింటికీ మించి ఆయన చెప్పినట్లే చేయాలని హుకుం జారీ చేస్తారు. తప్ప సాధ్యాసాధ్యాలపై కనీసం సమీక్షించరు" అని మరో సీనియర్ నాయకుడు తప్పుబట్టారు.

# యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చుని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చుని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

# విజయన్, మోడీ మంచి మిత్రులు

పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

# ఆటోల ఎల్పీజీకి కొరత రాకూడదు

గత వారం రోజుల్లో మొత్తం 363 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్పీజీని తెప్పించి సరఫరా చేశారని వివరించారు. మూతపడిన 17 బంకులను మళ్లీ తెరిపించారని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరాను పెంచి, మూతపడిన బంకులను మళ్లీ తెరిపించడంలో సూపర్ గ్యాస్ (÷ూబూ׀స ఉజీబ), గో గ్యాస్ (ఉనీ ఉజీబ), టోటల్ ఎనర్జీస్ (÷ునీబిజీ ఇని׀సణతి׀బ), ప్రైమ్ ఫ్యూయల్ (ఖసతిప׀ ఈబీ׀) కంపెనీలు చేసిన కృషిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందనలు తెలిపారు. పని తీరు ఏ మాత్రం మెరుగు పరుచుకోని పలు కంపెనీల పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆటో ఎల్పీజీని అధికంగా తెప్పించి, బంకులన్నింటిలో సరఫరా చేయాలని కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతినకుండా ఉండాలంటే ఆటో ఎల్పీజీ సరఫరా ఆగకుండా చూడాలని ఆయిల్ కంపెనీలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆటో గ్యాస్ కొరత రాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామన్నారు. బంకులకు గ్యాస్ వస్తున్న లెక్కలను పౌరసరఫరాల శాఖ ప్రతి రోజు పర్యవేక్షిస్తుందని కమిషనర్ స్టీఫెన్ రవీందర్ వెల్లడించారు. ఏదైనా సమస్య ఉంటే హెల్ప్ లైన్ 1967కు ఫోన్ చేయాలని సూచించారు.

## ఏసీబీకి చిక్కిన వ్యవసాయ వర్సిటీ అసోసియేట్ డీన్

ఆయన లక్ష రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లైసెన్స్‌కు సంబంధించి ఇంతకు ముందు తొలి విడత రూ.25వేల లంచం తీసుకున్న గోవర్ధన్ తర్వాత మరో రూ.లక్ష కావాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. గోవర్ధన్‌కు బాధితుడు డబ్బు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా మంగళవారం పట్టుకున్నారు. అనంతరం ఎల్‌బీనగర్‌లోని గోవర్ధన్ ఇంట్లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గోవర్ధన్‌ను ఏసీబీ కోర్టులో హాజరుపరచగా.. ఆయనకు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి 14 రోజుల జుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే టోల్‌ఫ్రీ నంబర్ 1064కి కాల్ చేయాలని ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారుసిన్హా తెలిపారు.

# కేరళలో ముగిసిన ప్రచార హోరు...

చట్టప్రకారం నాయకులందరూ తమ తమ నియోజకవర్గాలకు తిరిగి వెళ్లి, పోలింగ్‌కు ముందు చివరి వ్యూహాలపై దృష్టి సారిస్తారు. ఆ తర్వాత గురువారం (ఏప్రిల్ 9) అసలైన సమరానికి తెరలేస్తుంది. రాష్ట్రంలోని 2.71 కోట్ల మంది ఓటర్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) బటన్ నొక్కి, తమ తీర్పును వెలువరించనున్నారు. ఈ ఎన్నికల బరిలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ చారిత్రక విజయంపై కన్నేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి కేరళ రాజకీయాల్లో అపూర్వమైన రికార్డు సృష్టించాలని ఆయన భావిస్తున్నారు. అభివృద్ధి, కొనసాగింపు నినాదాలతో ఎల్డీఎఫ్ ప్రజల ముందుకు వెళ్లింది. అయితే, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి మాత్రం గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తోంది. వయనాడ్‌లో ప్రచారం చేసిన ప్రియాంక గాంధీ, ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసొస్తుందని, సునాయాసంగా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఈసారి కేరళలో తమ ఉనికిని బలంగా చాటాలని చూస్తోంది. 2021లో ఒక్క సీటు కూడా గెలవని ఆ పార్టీ, ఈసారి కచ్చితంగా ఖాతా తెరవడమే కాకుండా, పలు స్థానాలు గెలిచి రాష్ట్ర రాజకీయాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి, పినరయి విజయన్ వంటి నేతల మధ్య జరిగిన వాడీవేడీ మాటల యుద్ధం కూడా రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.

## గౌహతిలో భారీ వర్షం... రాజస్థాన్ రాయల్స్, ముంబై మ్యాచ్ ఆలస్యం

గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. మంగళవారం మధ్యాహ్నం నుంచి నగరంలో సుమారు మూడు గంటల పాటు భారీ వర్షం కురవడంతో, బర్సపరాలోని అస్సాం క్రికెట్ అసోసియేషన్ స్టేడియాన్ని సిబ్బంది కవర్లతో పూర్తిగా కప్పి ఉంచారు. షెడ్యూల్ ప్రకారం రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉండగా, వర్షం కారణంగా టాస్ కూడా వేయలేదు. వర్షం తగ్గుముఖం పట్టడంతో గ్రౌండ్ సిబ్బంది మైదానాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. సూపర్ సాపర్ల సహాయంతో ఔట్‌ఫీల్డ్‌లోని నీటిని తొలగిస్తున్నారు. త్వరలోనే అంపైర్లు మైదానాన్ని పరిశీలించి టాస్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. రాత్రి 8:30 గంటల లోపు ఆట మొదలైతే ఓవర్ల కోత ఉండదని నిర్వాహకులు తెలిపారు.

# కేరళలో బీజేపీ 'జీరో సీట్ల పార్టీ'...

ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. కేరళలో పినరయి విజయన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఈసారి యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్ ప్రభుత్వ పాలనను థరూర్ తప్పుబట్టారు. గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనలో తామే ప్రగతి సాధించామని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. గతంలో ఊమెన్ చాందీ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రభుత్వం ఇంతకంటే మెరుగైన ఫలితాలు సాధించిందని గుర్తుచేశారు. వామపక్షాలు వ్యతిరేకించినప్పటికీ, విళింజం పోర్టు వంటి కీలక ప్రాజెక్టులను యూడీఎఫ్ హయాంలోనే ప్రారంభించామని తెలిపారు. వయనాడ్‌లో విపత్తుల నిర్వహణలోనూ ప్రభుత్వం విఫలమైందని, విపత్తులు సంభవించినప్పుడు బాధ్యత అధికారంలో ఉన్న ప్రభుత్వానిదేనని అన్నారు. ఇక ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై అడిగిన ప్రశ్నకు, అది పూర్తిగా ఊహాజనితమని థరూర్ కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీలో ఒక స్పష్టమైన ప్రక్రియ ఉందని, ఎన్నికల తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు, పార్టీ అధిష్ఠానం కలిసి ముఖ్యమంత్రిని నిర్ణయిస్తాయని తెలిపారు. కేరళలో ఏప్రిల్ 9న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## మీడియా సంస్థలపై దాడులు సరికాదు: రామ్

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల మీద వైసీపీ నేతలు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. ప్రజస్వామ్యంలో మీడియాపై దాడులు చేయడం సరైన పద్ధతికాదన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు ఇదే తరహా దాడులు చేసేవారని ప్రస్తావించారు. రాజకీయ విమర్శలు ఉంటే రాజకీయంగా చూసుకోవాలని.. బెదిరింపు ధోరణి సరికాదన్నారు. బాధ్యతాయుతమైన సంస్థపై వైసీపీ నేతలు చేసిన దాడిని ఖండిస్తున్నామని రామచందర్ రావు పేర్కొన్నారు.

## దేవాదాయ శాఖ కమిషనర్ శాంతి అరెస్ట్

### ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఎసిబి చర్యలు

ఏపీ దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కాళింగిరి శాంతి అరెస్టయ్యారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు అందిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు.. తాడేపల్లి, ఉండవల్లి సహా 4 ప్రాంతాల్లో మంగళవారం ఏకకాలంలో సోదాలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా భారీగా అక్రమ ఆస్తులను గుర్తించారు. విశాఖ ఎండాడలో లగ్జరీ ఎ÷–లాట్, తాడేపల్లి కుంచనపల్లిలో జీ ప్లస్ 2 భవనంతోపాటు 770 గ్రాముల బంగారు నగలు, 3 కిలోల వెండి గుర్తించారు. అంతేకాకుండా రూ.1.15 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో మరో రూ.3 లక్షలు ఉన్నట్లు తేల్చారు. వీటితోపాటు ఓ కారు, ద్విచక్ర వాహనం గుర్తించారు. అక్రమాల ఆరోపణలతో 2024 జులై నుంచి 2026 మార్చి వరకు శాంతి సస్పెన్షన్‌లో ఉన్నారు.

# అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించం

అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర సరిహద్దుల్లో ధాన్యం ఎగుమతులు, దిగుమతులపై కట్టుదిట్టమైన నిఘా ఉంచామని స్పష్టం చేశారు. ఈ రబీ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉందని తెలిపారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు తమ ప్రభుత్వం సన్నద్ధమైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,251 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అందుబాటులో 16 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయని తెలిపారు. అంతకుముందు హుజూర్ నగర్ రామస్వామి గట్టు సమీపంలో ఐటీ కాలేజీతో పాటు మోడల్ కాలనీ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 116 ఎకరాల్లో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్ల మోడల్ కాలనీ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాయని చెప్పుకొచ్చారు. కాలనీ నిర్మాణానికి రూ.125 కోట్లు ఖర్చు, అదనంగా రూ.20 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి పైరవీలకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మొదటి విడతలో 1500 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులో మోడల్ కాలనీ ప్రారంభోత్సవం జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# అత్యాచారం కేసులో పోలీసుల పురోగతి

### ప్రియుడే అత్యాచారానికి ఒడిగట్టినట్లు గుర్తింపు

మాచర్లలో మహిళపై జరిగిన అత్యాచారం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా, ప్రియుడే అత్యాచారానికి పాల్పడినట్టు పోలీసులు నిర్ధారించారు. నిందితుడికి ఎవరు సహకరించారనే అంశాన్ని పరిశీలిస్తూ, పోలీసులు మరిన్ని దర్యాప్తు చర్యలు చేపట్టారు.

కాగా, మాచర్లలో ఒంటరిగా ఉంటున్న ప్రభుత్వ ఉద్యోగినిపై దుండగుడు అత్యంత కిరాతకంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన గత గురువారం చోటుచేసుకుంది. మంచి నీళ్లు కావాలంటూ దుండగుడు బాధితురాలి ఇంట్లోకి ప్రవేశించి, ఆ తర్వాత కత్తితో బెదిరించి ఆమెపై దాడికి దిగాడు. బాధితురాలి కాళ్లుచేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు. ప్రస్తుతం.. బాధితురాలు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆమె పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ద్వారా పోలీసులు నిందితుడిని ప్రాథమికంగా గుర్తించారు. ప్రత్యేక బృందాలు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి.

# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముంది ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

## సిఎస్‌కెకు ఏమయ్యింది?

ఐపిఎల్ మ్యాచ్‌లో అతి పేలవ ప్రదర్శనలో చెన్నై సూపర్‌కింగ్ సిఎస్‌కే ముందున్నది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ధోనీ అందులో ఉన్నంత సేపు ఊపులో ఉన్న సిఎస్‌కె ఇప్పుడు అత్యంత పేలవ ప్రదర్శన ఇస్తోంది. సొంత మైదానం చిదంబరం స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్ అంటే.. పసుపు జెర్సీలతో కళకళలాడుతుంది. అలాంటి చెన్నై సూపర్‌కింగ్స్ ఈ సీజన్‌లో ఆడి 3మ్యాచుల్లోనూ ఘోర పరాజయాలను చవిచూసింది. ఈ ఓటములు కెప్టెన్సీ లోపం కారణంగా వస్తున్నాయా..? ఫినిషింగ్ కింగ్ మహేంద్రసింగ్ ధోనీ, బ్రెవీస్ జట్టుకు అందుబాటులో లేకపోవడమో.. ఇలా జరుగుతున్నాయా..తేడాతో విజయం సాధించింది.

# నిత్యవసరాల ధరలు తగ్గించాలి సిపిఐఎం మాయ కృష్ణ

**యుద్ధం ఆపాలని మోడీ ట్రంప్ కు సూచించాలి**

**యుద్ధంతో పేద మధ్యతరగతి ప్రజలపై అధిక భారం**

**గ్యాస్ తో నడిచే ఆటో క్యాబ్ డ్రైవర్లు గ్యాస్ లేక అవస్థలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 7 సూర్యా న్యూస్** పేదలకు భారమైన నిత్యావసరల ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలోని 9వ వార్డు ఇంద్రమ్మ కాలనీ లో సింగన్నగూడెం వద్ద నిత్యవసర ధరల పెంపును వ్యతిరేకిస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాయ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోజు రోజుకు నిత్యవసర ధరలు పెరుగుతున్నాయని, పేద, మధ్యతరగతి ప్రజలు, రోజు పనికి పోయే కార్మికుల పై ధరలు ఇష్టం వచ్చినట్లు పెంచుతూ పేద ప్రజల రక్తాన్ని పిలుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకే మద్దతు తెలుపుతున్నాయని మండిపడ్డారు. సామాన్య ప్రజలకు నిత్యవసరాలైన పప్పులు నూనెలు సబ్బులపై జిఎస్టి తగ్గిస్తున్నానని చెప్తూ గొప్పలు చెప్తున్న నరేంద్ర మోడీ ఈ పేదవాళ్ల తినుబండారాలు పెరుగుతుంటే కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యా యని, యుద్ధం పేరుతో గ్యాస్ ఇతర దేశాల నుండి రాకపోవడం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అసమర్ధత పాలనకు నిదర్శనం అన్నారు. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున గ్యాస్ పెట్రోలు డీజిల్ నిలువలు చాలా ఉన్నాయని గొప్పలు చెప్తున్న నరేంద్ర మోడీ, పెద్ద పెద్ద పట్టణాల్లో గ్యాస్ లేక ఆటోలు, క్యాబ్ కార్లు డ్రైవర్లు రెండు మూడు రోజులు లైన్ లో పడిగాపులు కాసినా, గ్యాస్ కొరత ఉన్నదని ఇవ్వడం లేదన్నారు. ఆటో వారు క్యాబ్ వారు పనులు లేక




పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని, అప్పులు, ఈ ఎం ఐ లు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని, అందుకే దేశ ప్రధాని మోడీ మౌనం వీడి యుద్ధాన్ని ఆపాలని సూచించారు. డోనాల్డ్ ట్రంప్ నాకు మంచి మిత్రుడు అని చెప్పుకునే మోడీ యుద్ధాన్ని ఆపాలని ట్రంప్ ను ఆదేశించాలని కృష్ణ తెలిపారు. లేనిపక్షంలో భారతదేశం ఉన్న ప్రజలపై అనేక భారాలు పడుతున్నాయని ఆ భారాలు మోయలేక పేద మధ్యతరగతి కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, పట్టణ నాయకులు కొలుపుల కృష్ణ, చింతల శివ, కుచ్చుల నరసింహ, నోముల లక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం





**వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం**

**33 కోట్ల దేవతలు కొలువుదీరిన గోపృష్ట దర్శనం**

**సుగంధ భరితమైన పుష్పమాలతో శ్రీవారికి తోమాల సేవ**

**వేయి నామాల శ్రీ వెంకటేశ్వర స్వామికి సహస్రనామార్చన**

**శ్రీ స్వామివారి దివ్యాన్న ప్రసాదాన్ని**

**స్వీకరించిన 3000 మంది భక్తులు**

**సహస్ర దీప కాంతుల మధ్య భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు**

**స్వామివారిని దర్శించుకుని ఆనందపరుశులయిన భక్తులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 7 సూర్య న్యూస్** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణ లతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి, వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సోమవారం 3000 మంది భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ, భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణ లతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.



# శారీరక దృఢత్వం క్రమశిక్షణ భక్తులకు భద్రత.





**ప్రమాద బాధితురాలిని ఆదుకున్న టీజీఎస్పీఎఫ్ సిబ్బంది.**

**యాదగిరిగుట్టలో టీజీ ఎస్పీ ఎఫ్ సిబ్బంది 10 కిలోమీటర్ల పరుగు. శేషగిరిరావు.**

**యాదగిరిగుట్ట మండల ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** టీజీ ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లాక్రా ఆదేశాల సూచనల మేరకు యాదగిరిగుట్ట ఆలయ భద్రతా ఎస్పీఎఫ్ సిబ్బందికి మంగళవారం ఉదయం10 కిలోమీటర్ల పరుగు పోటీ నిర్వహించారు. ఈ పరుగు పోటీ తులసి కాటేజ్ నుండి మల్లాపురం వరకు సాగిన ఈ పరుగులో అధికారులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందించడం భక్తులకు మెరుగైన భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ కె. శేషగిరి రావు తెలిపారు. గత నెల మార్చి 21న స్వామివారి దర్శనానికి వచ్చిన మేడ్చల్ జిల్లా తిప్పాయిగూడ కు చెందిన అనిత అనే భక్తురాలు దర్శనం అనంతరం కొండకేందికి వెళ్లే సమయంలో ఒకేసారి నాలుగైదు బస్సులు రావడంతో సీట్ల కోసం భక్తులు ఎగబడ్డారు. ఈ క్రమంలో అనిత అనే భక్తురాలు కింద పడిపోగా డ్రైవర్అ జాగ్రత్త వల్ల బస్సు టైరు ఆమె కాలు పైనుంచి దూసుకెళ్లింది. బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భక్తురాలి దీన స్థితిని చూసి చలించిన ఎస్పీఎఫ్ సిబ్బంది కేవలం విధి నిర్వహణకే పరిమితం కాకుండా సాటి మనిషిని ఆదుకోవడం బాధ్యతగా భావించి ఇన్స్పెక్టర్ కె శేషగిరిరావు ఆదేశాల మేరకు బాధితురాలి కి తక్షణ వైద్యం అత్యవసర ఖర్చుల నిమిత్తం సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ. 22400 ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి, ఏఎస్ఐ లు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య రాజయ్య, సిబ్బంది మోహన్ రెడ్డి, రాజా గౌడ్ ,పాండు తదితరులు పాల్గొన్నారు.

## వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్టీఎల్ గ్యాస్

సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్పిజి డిస్టిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని

పెట్రోలియం శాఖ తెలిపింది. తాజాగా మంగళవారం వలసకార్మికులకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను కేంద్రం డబుల్కి పెంచింది. అంటే వలస కార్మికులు రోజుకి రెండు ఐదు కేజీల ఎల్పిజి సిలిండర్లను కొనుగోలు చేసేందుకు మంత్రిత్వశాఖ వీలు కల్పించింది.

# ప్లంబింగ్ ఆరోగ్య సమస్యలపై శిక్షణ బి. జ్యోతి



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 7 సూర్య న్యూస్** భువనగిరి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వృత్తి విద్యా లో మెలుకువ నేర్పించాలనే దృఢ సంకల్పంతో హెల్త్ కేర్, ప్లంబింగ్ పనుల పైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని వృత్తి నిత్య శిక్షకురాలు బి.జ్యోతి తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ప్లంబింగ్ ఆరోగ్య సమస్యలపై ప్రాథమిక అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇస్తున్నామన్నామని జ్యోతి, రామవత్ పవన్ లు తెలిపారు. ఈ శిక్షణతో విద్యార్థులు స్వయం ఉపాది వైపు అడుగులు వేస్తూ, ప్రాథమిక ఆరోగ్యం పట్ల సుముఖత వ్యక్తం చేస్తూ ఉత్సాహంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమం గురుకుల పాఠశాల విద్యార్థులకు వృత్తి విద్య దారి చూపుతుందని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాజబోయిన వెంకన్న తెలిపారు.

# జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ని కలిసిన బార్ అధ్యక్షులు నిసంగి విద్యా సాగర్



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 7 సూర్య న్యూస్** జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఆకాంక్ష యాదవ్ ని నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు అధ్యక్షులు నిసంగి విద్యా సాగర్ ఎస్పీ కార్యాలయం లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో ఉన్నా కేసులు పరిష్కారంచలి కోరారు. ఈ కార్యక్రమం లో కార్యవర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శి మెడబోయిన యాదగిరి, జాయింట్ సెక్రెటరీ ఉడుతల సురేష్, కార్యవర్గ సభ్యులు గడ్డం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు బొమ్మ వెంకటేష్ , గోద వెంకటేశ్వర్లు, పాశం శ్రీదర్, జంగిటి శివ కిరణ్ తదితరులు పాల్గున్నారు.

# హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులుగా భీమర లక్ష్మణ్ ఎన్నిక..

**ఇందుర్తిలో ఈనెల 26న జరిగే హిందూ సమ్మేళన నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు**



**చిగురుమామిడి ఏప్రిల్ 07 సూర్య న్యూస్** ఈనెల 26న ఆదివారం ఇందుర్తి గ్రామంలో నిర్వహించే సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా హిందూ సమ్మేళనం విజయవంతం చేసేందుకు గ్రామంలో మంగళవారం కమిటీని ఏర్పాటు చేశారు. శ్రీహరి హర హిందూ సమ్మేలనసమితిగా ఈ కమిటీకి నామకరణం చేసినట్లు చెప్పారు. కమిటీ అధ్యక్షులుగా భీమర లక్ష్మన్, ఉపాధ్యక్షులుగా దేవునూరు చంద్రయ్య, గట్టు ఎల్లయ్య, కోశాధికారిగా అచ్చ రవీందర్, కార్యదర్శిలుగా గునుకుల మధుసూదన్ రెడ్డి, నడిగొట్టు కిరణ్, ముంజ చంద్రయ్య, కూన సంతోష్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కంటే శ్రీనివాస్, సిద్దేంకి అనిల్ తదితరులను ఎన్నుకున్నట్లు భీమర లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖండ ప్రముఖ్ ఆవుల కుమార్, జిల్లా సేవ ప్రముక్ మొగిలి సంపత్ లు మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత గురించి వివరించారు. దేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని తిరిగి విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో నేటి పాలకులు ముందు కొనసాగుతున్నారనీ తెలిపారు. ఈ పరిస్థితుల్లో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను పరిష్కరించుకోవడానికి ఐక్యమత్యంతో ముందు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని, ఐకమత్యాన్ని నింపడం, దేవాలయ వ్యవస్థ పటిష్టం చేయడం, సమాజంలో సామాజిక సమరతను నిర్మాణం చేయడం, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం, స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించడం, జాతీయ భావాన్ని పెంపొదించడం కోసం హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగాలని ఉద్దేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని సమావేశంలో వెల్లడించారు.

# 27వేలకు కొండాపూర్ కూరగాయల మార్కెట్ వేలం..

**మార్కెట్ ను కైవసం చేసుకున్న ఇందుర్తికి చెందిన తోట బాలయ్య...**

**చిగురుమామిడి ఏప్రిల్ 07 సూర్య న్యూస్** కొండాపూర్ గ్రామంలో ప్రతి మంగళవారం సాయంత్రం నిర్వహించే కూరగాయల మార్కెట్ ను క్రయ, విక్రయదారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్వహించే కూరగాయల మార్కెట్ కు గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద మంగళవారం వేలం పాట నిర్వహించారు. ఈ 2026-2027 సంవత్సరానికి గాను వేలం పాటను ఇందుర్తి గ్రామానికి చెందిన తోట బాలయ్య 27వేల రూపాయలకు మార్కెటును కైవాసం చేసుకున్నారు. ఈ వేలంపాటలో ఏడుగురు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ ను కైవసం చేసుకున్న తోట బాలయ్యను గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అమృత వర్షిని, నవాబుపేట కార్యదర్శి బడుగు సంపత్, ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్, వార్డు సభ్యులు గుడాల ఉమా, బింగి మాధవి, పైడిపల్లి సుగుణవ్వ, బుర్ర తిరుపతి, కనగండ్ల సునీల్, బత్తుల అంజవ్వ, కారోబార్ బింగి గణేష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సూర్య

బుధవారం 08 - 04 -2026

# జిల్లా గ్రంథాలయంలో సిబ్బంది కొరత తీర్చండి



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిస్తీ

పాఠకుల ఇబ్బందులు తెలుసుకున్న కలెక్టర్

గ్రంథాలయానికి నూతన వాటర్ ప్లాంట్

పాఠకులకు డిజిటల్ లైబ్రరీ సేవలు వీలైనంత తొందరగా తీసుకురావాలి

రామన్నపేట వలిగొండ ఆలేరు తుర్కపల్లి గ్రంథాలయాల మరమ్మతులకు ప్రణాళిక తయారు చేయాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 7 సూర్య న్యూస్** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని వెంటనే సిబ్బందిని నియమించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ కలెక్టర్ కు విన్నవించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. ముందుగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం. సుధీర్ కలెక్టర్ ను శాలువతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయంలోని పాఠకులను ప్రతి ఒక్కరిని కలెక్టర్ అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠకులకు డిజిటల్ లైబ్రరీ సేవలు వీలైనంత తొందరగా అందుబాటులో తేవాలని, ప్రణాళికా రూపొందించాలని సూచించినారు. అదేవిధంగా జిల్లా కేంద్రం గ్రంథాలయానికి వాటర్ ప్లాంట్ కొత్తది ఏర్పాటు చేస్తానన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలోని ఎన్ని శాఖ గ్రంథాలయాలు ఉన్నాయో తెలుసుకున్నారు. ముందుగా రామన్నపేట ,వలిగొండ ,ఆలేరు, తుర్కపల్లి, గ్రంథాలయాలను సందర్శించి వాటి మరమ్మత్తులకు చేపట్టుటకు ప్రణాళిక రూపొందించాలనారు . జిల్లా గ్రంథాలయ సంస్థలో సిబ్బంది కొరత ఉన్నందున జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వారు కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా వారు సానుకూలంగా స్పందించినారు. లైబ్రరీ సెస్ మండల గ్రామ పంచాయతీ నుండి వసులైన సెస్ తక్కువ కడుతున్నందున పూర్తిస్థాయిలో లైబ్రరీ సెస్ కట్టించుటకై కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

**జిల్లా ఎస్పీ అక్షాంక్ష యాదవ్**

**మహనీయుల బైక్ స్టిక్కర్ ఆవిష్కరణ**

**భీమ్ యాత్ర సామరస్య పూర్వకంగా నిర్వహించాలి**



**యాదాద్రి భువనగిరి జిల్లా పేరు ఏప్రిల్ 7 సూర్యా న్యూస్** మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చెయ్యాడం కోసం బైక్ స్టికర్ ను సుపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఆవిష్కరించి బైక్ లకు స్టికర్ ని అతికించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహనీయుల జయంతి ఉత్సవాలో భాగంగా ,ఏప్రిల్14 న భీమ్ యాత్రను సమరస్యపూర్వహక వాతావరణం లో ప్రశాంతంగా నిర్వహించాలని, ఇందు కోసం నిర్వహకులు మంచి కార్యచరణతో ముందుకెళ్లాల న్నారు.బైక్ స్టికర్ ఆవిష్కరణ లో బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్,బండారు రవివర్ధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబు రావు, సురుపంగా శివలింగం, దుబ్బ రామకృష్ణ మాదిగ ,ఇటుకల దేవేందర్ మాదిగ ,కర్తల శ్రీనివాస్, కుతడి సురేష్, నాగరం శంకర్, కారుపటి రాజు, కనుకుంట్ల రమేష్ కోటి,బండారు శివశంకర్, బండారు జహంగీర్, గోపే బాబు,క్యాసాగళ్ల చందు,ఎండీ కరీం, గాయపక శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించిన బీర్ల ఐలయ్య





ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయాలి

పూరి గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలి

గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

రవి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 7 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఇండ్ల నిర్మాణాల ప్రగతిని విప్ బీర్ల ఐలయ్య సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కళ నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇండ్లకు గృహప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వంగపల్లి ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కరెంట్, రోడ్లు, మంచినీటి సౌకర్యాలు వంటి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా మంచినీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీరాములు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గుత్తి కోయల గ్రామంలో పోలీసుల గ్రామోత్సవం



**అశ్వాపురం ఏప్రిల్ 7 సూర్య న్యూస్ :-** అశ్వాపురం మండల పరిధిలోని గుత్తి కోయ గ్రామమైన గుండ్లమడుగు లో మంగళవారం ఉదయం అశ్వాపురం పోలీసులు గ్రామోత్సవ సమావేశం నిర్వహించారు. గుత్తి కోయలలో బాగా చదువుకున్న విజయవంతమైన వ్యక్తులతో గుత్తి కోయలకు కౌన్సిలింగ్ ఇప్పిం చారు. గుత్తి కోయలలో విద్య పట్ల ఆసక్తి మావోయిస్టు తీవ్రవాదం పట్ల దూరంగా ఉండే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి ఎస్ఐ రాజేష్ స్థానిక సర్పంచ్ వార్డ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లిగుండ్ల తండాలో హెల్మెట్‌ల పంపిణీ ఘనంగా. రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ.

**ప్రజల భద్రతే నాకు ముఖ్యం.సర్పంచ్.**



**డోర్నకల్, ఏప్రిల్ 7 (సూర్య న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం పిల్లిగుండ్ల తండాలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు గ్రామ సర్పంచ్ బానోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో హెల్మెట్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్, కురవి ఎస్సై సతీష్ సూచనలు, ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పరిధిలోని ద్విచక్ర వాహనదారులకు సుమారు 200 హెల్మెట్‌లను పంపిణీ చేశారు. గ్రామ ప్రజల ప్రాణ భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులు యువతకు హెల్మెట్ ధరించే ప్రాముఖ్యతను వివరించారు. రహదారి ప్రమాదాల నివారణలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.సర్పంచ్ బానోతు రమేష్ నాయక్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవచ్చు. గ్రామంలో రహదారి భద్రతపై మరింత అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండి శీను గౌడ్, కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, యువ నాయకులు భరద్వాజ్ రెడ్డి తదితరులు పాల్గొని సర్పంచ్ తీసుకున్న ఈ చొరవను అభినందించారు. గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలి...

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు...

మండలంలో పాయం పర్యటన...

ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరు..

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

**కరకగూడెం ఏప్రిల్ 7 సూర్య న్యూస్ :** ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కలిసి పని చేయాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో పర్యటించిన ఆయన కన్నాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి వారితో ముచ్చటించారు. అనంతరం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకకు హాజరై ఇంటి సముదాయాన్ని ప్రారంభించారు. కుటుంబంలో సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారితో ఫోటోలు దిగి ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేద కుటుంబానికి భరోసాని ఇంటి నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. కరకగూడెం మండలం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వట్టం కాంతయ్య ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 29 మంది లబ్ధిదారులకు 29 లక్షల, మూడువేల 364 రూపాయలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులతో మాట్లాడించి వారి ద్వారా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో కరకగూడెం మండలంలో 225 మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకురావాలంటే అధికారులు ఒక టీం లా పనిచేసి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఆయన కోరారు. గ్రామాలలో కొత్తగా ఏర్పడిన సర్పంచులను ప్రజలు కోరుకునేది మూడు పనులను మాత్రమే అవి త్రాగునీరు వీధిలైట్లు రోడ్లు ఈ మూడు సర్పంచులు సక్రమంగా నిర్వహిస్తే ప్రజలు గుర్తు పెట్టుకొని మరల వారిని గెలిపిస్తారని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తూ 6 గ్యారంటీలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రైజింగ్ తెలంగాణ ఏర్పాటుతోందని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. మొదటి విడతలో మండలంలో 16 గ్రామపంచాయతీలలో 52 కుటుంబాలకు గాను 48 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని ఇండ్ల నిర్మాణం త్వరితన పూర్తి చేస్తే రెండో విడత 3500 ఇండ్లు ఉన్నాయని ప్రతి పేదవాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందాలని ఆ బాధ్యత ఎంపీడీవో ఉన్నత అధికారులు దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మీ ఎమ్మెల్యేగా ఎటువంటి సమస్యనైనా తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే దాని పరిష్కారం చూపిస్తానని మండల అభివృద్ధికి కావలసిన అన్న నిధులు మంజూరు చేస్తానని సర్పంచులు గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ముందుండాలని అంతర్గత రోడ్లు సిసి రోడ్లు బిపి రోడ్లు కలవట్లు చెక్ డ్యాములు మండలానికి కావాల్సిన ప్రతి పనిని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పులుసు బంత ప్రాజెక్టు నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా మండలానికి రెండు సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని మూడోది కూడా సిద్ధం అవుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని అధికారులకు పార్టీ నాయకులకు సర్పంచ్లకు సూచించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా ఉండాలని ఏ ఎన్నిక జరిగిన ప్రజా ప్రభుత్వాన్ని అఖండ మెజారిటీతో విజయాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దినేష్ కుమార్, ఎంపీడీవో దేవర కుమార్, తహశీల్దార్ వట్టం కాంతయ్య, వ్యవసాయ శాఖ అధికారి చటర్జీ, హౌసింగ్ ఏఈ, పశువుల వైద్యాధికారి వాసంతి, ఏపిఎం వినోద్ క్రాంతి, సర్పంచులు, సుజాత, రమాదేవి, సుగుణ, మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మండల నాయకులు ఎర్ర సురేష్, పోలె బోయిన తిరుపతయ్య,తోలేం నాగేశ్వరరావు, సర్పంచులు ఉపసర్పంతులు వార్డు మెంబర్లు పార్టీ నాయకులు ప్రజలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రీడి ఆర్టిస్ట్ కి అంతర్జాతీయ అవార్డ్

**-శ్రీలంకలో శ్రీలంక ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ప్రధానం**

**-శ్రీలంకలో త్రీడి ఆర్ట్ ని పరిచయం చేసే దిశగా చర్చలు**

**-పలువురు ప్రముఖుల ప్రశంసలు**

**రామగిరి ఏప్రిల్ 07 సూర్య న్యూస్:-** రామగిరి మండలం సేంటినరీ కాలనీలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ కృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. శ్రీలంక వేదికగా ఎనిఎల్ప్ గ్రూప్స్ బెంగళూరు వారు నిర్వహించే అంతర్జాతీయ అవార్డ్స్, గ్లోబల్ ఐకాన్ అవార్డ్ కు కృష్ణను ఎంపిక చేశారు. మే 8 న శ్రీలంకలో శ్రీలంక ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఈ అవార్డ్ ను ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా శ్రీలంకలో త్రీడి ఆర్ట్ ను పరిచయం చేసే దిశగా చర్చలు కూడా జరుగుతున్నాయని కృష్ణ తెలిపారు. తెలంగాణ గౌరవాన్ని, దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల్లో చాటుతున్న కృష్ణ ను ప్రభుత్వ సలహాదారు కే. కేశవ రావు తన నివాసంలో ప్రశంసించారు. తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేంద్ర కుమార్ తన ఆఫీసులో కృష్ణను ఘనంగా సన్మానించి, కృష్ణ చేసే పని అద్భుతమని, ఇలాంటి త్రీడి చిత్రాలను తను ఎప్పుడూ చూడలేదని ప్రశంసించారు. ఈ సందర్భంగా కృష్ణ యూనివర్సిటీ పెద్దలకు, తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.



## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారని కోడై కూస్తోంది. ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదని అంతర్జాతీయ మీడియా అంటోంది. మొజ్తాబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్టు అమెరికా- ఇజ్రాయెల్ దేశాల నిఘా సంస్థలకు తెలుసని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొజ్తాబా తీవ్ర అనారోగ్యంతో ఉన్నందువల్ల నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపింది అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన కుమారుడు మొజ్తాబా ఖమేనీని తదుపరి సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సుప్రీం లీడర్ అయిన తర్వాత కూడా మొజ్తాబా ఎక్కడా కనిపించలేదు. మొజ్తాబా తీవ్రంగా గాయపడ్డారని, ప్రాణాలు కూడా కోల్పోయి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. ఖమేనీని చికిత్స నిమిత్తం రష్యాలోని మాస్కోకు తరలించారని కూడా వార్తలు వచ్చాయి. ÷రిజ్తాబా ఖమేనీ ఇరాన్‌లోనే ఉన్నారని, బయటకు వెల్లడించలేని కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదని రష్యా రాయబారి తెలిపారు .

# కట్నం వేధింపులతో పెళ్లి రద్దు, ఆత్మహత్యకు సిద్ధమైన పెళ్లి కూమర్తె కుటుంబం

**- న్యాయం జరిగే వరుకు తన కుటుంబంతో ఇక్కడే ఉంటా**

**- వంటవార్పుతో నిరసన తెలిపి అమ్మాయికి న్యాయం చేయాలని తల్లిదండ్రుల అవేదన**



**కమాలాపూర్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :** హన్మకోండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన యువకుడు పెళ్ళికి ఒక రోజు ముందు పరారైన ఘటన. వివరాలల్లోకి వెళితే ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన యూవతిని మధ్యవర్తి ద్వారా ఉప్పల్ గ్రామనికి చెందిన వీరబోయిన కిరణ్ తో వివాహం నిశ్చయం చేసిన మధ్యవర్తి. పెండ్లి సంబందం కుదుర్చేందుకు 50వేల రూపాయలు తీసుకొని ఉప్పల్ గ్రామానికి చెందిన యువకుడికి వివాహ సంబంధం కుదర్చాడు . పెళ్ళి రేపు అనగా అదనపు కట్నం కావలి అని అశపడి ఒక కుటుంబన్ని నిలువునా మోసం చేసి పెళ్ళికి నిరాకరించిన యువకుడు కిరణ్ . పెళ్ళి తేది దగ్గరపడటంతో, లగ్న పత్రికలు రాసుకున్న తర్వాత వరుడి తరపు వారు అదనపు కట్నం కోసం వేధించడంతో పెళ్లి ఆగిపోయింది. దీనిపై బాధితుడు మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశాడు. మెదటగా రూ. 35 లక్షల కట్నం అడగగా, బాధితుడు రూ. 26 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. నిశ్చితార్థం ఫిబ్రవరి 21, 2026న నిశ్చితార్థం వైభవంగా జరిపించారు. ఆ సమయంలోనే బాధితుడు అబ్బాయికి అర్థ తులం బంగారు ఉంగరం, తులంన్నర గొలుసు మరియు రూ.10 లక్షల నగదును అందజేశాడు. మార్చి 6న వివాహం జరగాల్సి ఉండగా, మార్చి 3న మధ్యవర్తి ద్వారా వరుడి తరపు వారు మరో రూ. పది లక్షలు ఇస్తేనే పెళ్లి చేసుకుంటామని, లేదంటే రద్దు చేసుకుంటామని కబురు పంపారు. ఇట్టి విషయానికి అంధోళనకు గురైనట్లు తెలిపారు. అమ్మయి పెండ్లి నిర్వహించడం కోసం మాకున్న భూమిని అమ్ముకుని, అప్పులు చేసి పెళ్లి ఏర్పాట్లు చేశాను. కార్డులు కూడా పంచేశాను. ఇప్పుడు అదనపు కట్నం అడుగుతూ మమ్మల్ని మోసం చేశారని పోలీసులను ఆశ్రయించినా? పెద్దమనుషుల దగ్గరకు వెళ్లినా? ఫలితం లేదు. పెండ్లి కుమారుడి తల్లిదంఢ్రులు ఇంకా రూ. 50 లక్షలు ఇస్తెనే వివాహం జరుగుతుందని డిమాండ్ చేస్తున్నారు అని వాపోయారు. మాకు న్యాయం జరగకపోతే నా కుటుంబంతో సహా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని అని బాధితుడు చేతిలో పురుగుల మందు డబ్బాతో ఆవేదన వ్యక్తం చేశాడు. పెండ్లి కుమారుడి ఇంటి ముందు వంటవార్పు కార్యక్రమం చేపట్టారు. సమాజంలో గౌరవం పోయిందని, ఆర్థికంగా చితికిపోయామని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యాడు. దినిపై అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## మరిపెడకు మన్నన తెచ్చిన అనిల్ రెడ్డి రాష్ట్ర అవార్డు అందుకున్న డ్రగ్స్ ఇన్స్పెక్టర్.



**డోర్నకల్ ఏప్రిల్ 7 సూర్య న్యూస్:-** ప్రజారోగ్య రంగంలో విశిష్ట సేవలందించి మరిపెడకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గంట్ల అనిల్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో గౌరవాన్ని అందుకున్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసే "ఉత్తమ సేవ పురస్కారం"ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా స్వీకరించారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ అనిల్ రెడ్డి ఔషధ నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు నాణ్యత ప్రమాణాల అమలులో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ఫార్మసీ తనిఖీలు నిర్వహించడం, నకిలీ మందులపై చర్యలు తీసుకోవడం, ప్రజల్లో సరైన ఔషధ వినియోగంపై అవగాహన కల్పించడం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషి విశేషంగా నిలిచింది. ప్రత్యేకంగా కరోనా మహమ్మారి సమయంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితుల్లో మరిపెడ ప్రాంతంలో వ్యాప్తి నియంత్రణకు ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమైనవి. ఆ సమయంలో లక్షల రూపాయల విలువైన ఔషధాలు, మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసి ప్రజలకు అండగా నిలిచారు. ఆయన సేవా భావం స్థానిక ప్రజల మన్ననలు పొందింది. అనిల్ రెడ్డికి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించడం మరిపెడ ప్రాంతానికి గర్వకారణమని స్థానిక ప్రజాప్రతినిధులు, సహచరులు, స్నేహితులు పేర్కొన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇంకా కృషి చేస్తానని అనిల్ రెడ్డి తెలిపారు.

## కనీవినీ ఎరుగని రీతిలో మహానీయుల ఉత్సవాలు నిర్వహించాలి - బర్రె జహంగీర్



**మహానీయుల జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ అవిష్కరణ**

**ఏప్రిల్ మాసం మహనీయుల మాసం**

**భీమ్ ర్యాలీలో ప్రజలు భారీగా పాల్గొనాలి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 7 సూర్య న్యూస్** ఎప్రిల్ మాసంలో జరిగే మహానీయుల జయంతి ఉత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కనీవినీ ఎరగని రీతిలో ఘనంగా జరుపుకుందామని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పేర్కొన్నారు. ఈనెలలో జరగనున్న మహానీయుల జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలో దళిత సంఘాల నాయకులతో కలిసి మంగళవారం ఉత్సవ కమిటీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, ఎప్రిల్ మాసంలో జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపల్ పట్టణంలో నిర్వహించే మహానీయుల జయంతి వేడుకలకు అధికారులు ప్రజాప్రతినిధులు దళిత సంఘాల నాయకులు వివిధ గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆ మహానీయులకు ఘనంగా నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. ఈసారి గతంలో కంటే కనీవినీ ఎరగని రీతిలో మును పెన్నడు జరగని విధంగా అంబేద్కర్, మహానీయుల జయంతోత్స వాలను నిర్వహించుకుందామని తెలిపారు. ఏప్రిల్ మాసం అంటేనే మహానీయుల మాసమని మహానీయులు పుట్టింది ఏప్రిల్ మాసంలోనేనని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన దళితులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సుమయ్య తబుసం షఫీక్ అహ్మద్, ఎండి మదర్, ఎండి అబేద్ అలీ, సోమ్లా నాయక్, భాస్కర్ నాయక్, కౌన్సిలర్ బర్రె సంఘవి కరుణాకర్, మేడి కోటేష్, కాకునూరు మహేందర్, బండారు రవి వర్ధన్, ఇటికల దేవేందర్, నాగారం శంకర్, కుతాటి సురేష్, మేడి రమేష్, తదితరులు పాల్గొని మహనీయుల జయంతి ఉత్సవాలు విజయవంతం చేద్దామని ప్రతిజ్ఞ పూనారు.

## కామారం సబ్ సెంటర్ కూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ పురస్కారం



**గంగారాం ఏప్రిల్ 7 సూర్య న్యూస్ :-** రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ ఆరోగ్య సేవలను ఆందీంచీనంధుకు కోమట్లగూడేం ఆరోగ్య కేంద్రం పరిధిలోని కామారం సబ్ సెంటర్ కూ రాష్ట్ర స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో తల్లి శిశువు యొక్క ఆరోగ్య సేవలను మెరుగూపరఛడం, గర్భిణీ స్త్రీలు పేరు ముందస్తు నమోదు, పూర్తి రోగ నిరోధక టీకాలు తదితర సేవలను సమర్థవంతంగా అమలు చేసినందుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ప్రిన్సిపల్ సెక్రటరీ క్రీస్టీనా చోంగ్తే చేతూలా మీదుగా ఇ అవార్డును ప్రదానం చేయడం జరిగింది. ఇ సందర్భంగా జిల్లా వైద్య శాఖ ఆదీకారీ రవి రాథోడ్ కామారం సబ్ సెంటర్ సిబ్బంది నీ,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లను ఆబీనంధించారు.

## వరద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 7 సూర్య న్యూస్:-** వరద ప్రభావంతో కుటుంబ సభ్యుడిని కోల్పోయిన బాధిత కుటుంబానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అండగా నిలిచారు. మంగళవారం రోజున 57వ డివిజన్ పరిధిలోని టీవీ టవర్ కాలనీలో నివసించే బాధిత కుటుంబాన్ని ఆయన స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. గత నవంబర్ నెలలో కురిసిన అకాల వర్షాల కారణంగా జరిగిన వరదలో పాక శ్రీనివాస్ ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాయిని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లారు.ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా, ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును నేడు బాధిత కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. క్లిష్ట సమయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తానని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు.అవసరమైతే మరింత సహాయం అందించేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

## వేయి స్తంభాల దేవాలయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**- ఎమ్మెల్యే నాయిని,ఎంపీ కావ్య**

**పదేళ్లలో వరంగల్ నగరానికి ఒక్క రూపాయి ఖర్చు చేయని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు**



**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 7 సూర్య న్యూస్:-** చారిత్రక ప్రాధాన్యం గల రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సాధిస్తామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.మంగళవారం నాడు వేయి స్తంభాల దేవాలయాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యతో సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు ఉపేంద్ర శర్మ స్వామివారి తీర్థప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు.ఇటీవల కేంద్ర టూరిజం, పురావస్తు శాఖ నుంచి విడుదలైన రూ.14.14 కోట్ల నిధుల వినియోగంపై అధికారులు వివరాలు అందించారు. ఈ నిధులతో ఆలయంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సెంట్రల్ లైటింగ్, గార్డెన్ అభివృద్ధి, కోనేరు పునరుద్ధరణ, భక్తులకు సౌకర్యాల కల్పన వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే నందీశ్వర మండపం ప్రాంతంలో అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ దేవాలయానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. ప్రస్తుతం కేంద్రం నుంచి నిధులు విడుదల కావడం సంతోషకరమని, ఈ నిధులను పారదర్శకంగా వినియోగించి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు అందరం ఎంపీ కడియం కావ్య నాయకత్వంలో ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి జిల్లాలో ఉన్న చారిత్రక ఆలయాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని,అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల పట్ల బీజేపీ పార్టీ నేతలు తామే స్వయంగా తీసుకొచ్చమని అనడం హాస్యాస్పదం అని అన్నారు.గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కలిసి పనిచేసినప్పుడు నిధులు ఎందుకు తీసుకురాలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి టాక్స్ ల రూపంలో రూపాయి ఇస్తే తిరిగి కేవలం 30 పైసలు మాత్రమే ఇస్తున్నదని అన్నారు.10 ఏళ్ల కాలంలో ఒక్కరోజైనా అభివృద్ధి కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయాలని అడిగిన దాఖలాలు లేవని విమర్శించారు.ఎంపీ కావ్య నేతృత్వంలో పలుమార్లు ఢిల్లీలో మంత్రులు కలుస్తూ రావాల్సిన నిధుల పట్ల సమిష్టి కృషి చేశామని అన్నారు.అదేవిధంగా దేవాలయం ముందు భాగ సుందరీకరణ కోసం

రూ.30 కోట్ల నిధులు కేటాయించగా, అందులో ఇప్పటికే కొంత పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో యునెస్కో గుర్తింపు పొందేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

దేవాలయం పరిసర ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక గృహ యజమానులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఓ-సిటీలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమానికి కుడా చైర్మన్‌కు ఆహ్వానం

**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 7 సూర్య న్యూస్:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వరంగల్ ఓ-సిటీలో ప్లాస్టిక్ నిర్మూలన 4వ విడత కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఓ-సిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం రోజు కుడా కార్యాలయంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ప్లాస్టిక్ రహిత ఓ-సిటీ లక్ష్యంగా తాము చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షణీయమని, ఇటువంటి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కుడా అధికారులు పాల్గొన్నారు.



## తాట్య తండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం.

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.అంబటి వీరభద్రం గౌడ్.**

**డోర్నకల్ఏప్రిల్ 7 సూర్య న్యూస్:-** కురవి మండలం తాట్య తండా గ్రామపంచాయతీ పరిధిలో భూక్య శాంతి భావ్ సింగ్ కుటుంబానికి నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ శు భారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడం జరుగుతోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, తాట్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు హేమానాయక్, భార్గవ్ నాయక్, నాగేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# యాదాద్రి భువనగిరి జిల్లాలో హెల్త్ వీక్ డే -2

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడదాం**

**జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు ఎన్ క్యూ ఆర్ ఎస్ కు సిద్ధంగా ఉండాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో వైద్యం అందించాలి**

**జిల్లాలోని సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలి**

**త్రాగునీరు శుభ్రంగా ఉండాలి**

**నీటి నిల్వలు లేకుండా దోమలను నివారించాలి**

**జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 68 మంది ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 7 సూర్య న్యూస్** ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో హెల్త్ వీక్ డే-2 కార్యక్రమం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అద్వర్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏప్రిల్ 7న నిర్వహించే ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని"ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడదాం" అనే 2026 ప్రచార నినాదంతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు అన్ని ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికేషన్‌కు సిద్ధంగా ఉండాలని, ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో మెరుగైన వైద్య సేవలను పేద ప్రజలకు అందించాలని సూచించారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 68 మంది ఆరోగ్య సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ, జిల్లాలోని సిబ్బంది అందరూ నిబద్ధతతో పనిచేయాలని, సిబ్బంది ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రమైన పరిసరాలు, సమతుల ఆహారం, నియమిత వ్యాయామం ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు శుభ్రంగా ఉండేలా చూసుకోవడం, నీటి నిల్వలు లేకుండా దోమల వ్యాప్తిని నివారించడం అత్యవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ప్రోగ్రాం అధికారులు డా. యశోద, డా. వీణ, డా. వంశీ కృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, డా. ఇందిర మణి, గైనకాలజీ విభాగం హెచ్‌వోడి, వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానంతో నిలబడదాం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ**

**భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఆరోగ్యంగా ఉండే హక్కు ఉంది**

**ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందించటం హక్కు**

**ఫాస్ట్ ఫుడ్ అధికంగా తింటే అనారోగ్యం పాలవుతాం**

**వరకట్నం నిషేధము గృహహింస చట్టాలు శిక్షలు అంశాలపై అవగాహన**

**ప్రతి ఒక్కరికి న్యాయసహాయం అందించడమే ధ్యేయం**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 7 సూర్య న్యూస్** ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానంతో నిలబడదామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత తెలిపారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి. మాధవీ లత మాదాపూర్, మాల్యాల గ్రామంలో ఉన్న బాలల సంరక్షణ కేంద్రాలను మంగళవారం సందర్శించి, వసతులు, ఇతర అంశాలను పరిశీలించారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ ల సమగ్ర నిర్వహణకు ఆశ్రమ నిర్వాహకులకు తగు సూచనలు చేసారు. అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు, బాలురకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యము పరిశుభ్రత గురించి తెలియజేశారు.

నేడు సమాజంలో ఫాస్ట్ ఫుడ్ అధికంగా ఉండి అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుందని, దానిని నియంత్రించాలని, సెల్ఫోన్లు చూడడం మాట్లాడడం ద్వారా మానసికంగా, ఆరోగ్యపరంగా దెబ్బతింటున్నామని దానిని కూడా నియంత్రించడంలో జాగ్రత్త వహించాలని తెలుపుతూ, ఈ సంవత్సరం "ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానముతో నిలబడదాం" అనే నినాదంతో ఈ సంవత్సరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు)లో ఆరోగ్యంగా ఉండే హక్కు కూడా అంతర్భాగమని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో స్పష్టం చేసిందని ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందడం వారి హక్కు అని తెలిపారు.భువనగిరి పట్టణములో ప్రభుత్వ పట్టణ వైద్యశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్, హెచ్.ఓ. డి డాక్టర్ సి నిర్మల, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ విజయ్ పటేల్, డాక్టర్ ప్రీతిస్వరూప్, డాక్టర్ డి. దేవిడ్ పలు ప్రజా ఆరోగ్య సమస్యలపై, వాటిని నివారించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. న్యాయ సహాయ న్యాయవాదులు సాయి శ్రీనివాస్, సరిత మాట్లాడుతూ, న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయవిజ్ఞానాన్ని అందించడమే కాకుండా ఉచిత న్యాయ సహాయాన్ని అందించడంలో కూడా న్యాయ సేవ సంస్థల చట్టం ఏర్పాటై ఉన్నదని, ఈ అవగాహన సదస్సుల ద్వారా ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందడంలో ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నామని తెలిపారు. మాదాపూర్ గ్రామ పంచాయతి కార్యాలయములో ఏర్పాటు చేసిన గ్రామ న్యాయ సంరక్షణ, మద్దతు కేంద్రములో న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయ సహాయ న్యాయవాది నాగరాజు పాల్గొని వరకట్న నిషేధము, గృహ హింస చట్టాలు, శిక్షలు అంశాలపై రాజ్యాంగములోని ఆరోగ్య హక్కులు అంశాలపై కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మహిళలు, ఇతరులకు అవగాహన కల్పించారు.






## కాంగ్రెస్ పార్టీ నుండి బర్ల శ్రీనివాస్ మరోసారి బహిష్కరణ

**రామగిరి ఏప్రిల్ 07 సూర్య న్యూస్:-** రామగిరి మండలం లద్నాపూర్ కు చెందిన యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా, పార్టీ నియమావళిని కాదని అతిగా ప్రవర్తిస్తూ, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ, అనేకసార్లు అధిష్టానం హెచ్చరించినా పెడచెవిన పెట్టి, తన పద్ధతి మార్చుకోకపోవడంతో బర్ల శ్రీనివాస్ ను పార్టీ బాధ్యతల నుండి, సాధారణ సభ్యత్వం నుండి పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బహిష్కరించినట్లు ఆయన వెల్లడించారు. బర్ల శ్రీనివాస్ ను గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించగా ఇటీవలే బహిష్కరణ ఎత్తి వేస్తూ పార్టీలోకి తీసుకున్న కొంత సమయంలోనే మరోసారి బహిష్కరణకు గురి కావడం చర్చనీయంగా మారింది.

# మున్నేరు జలాల తరలింపుపై ఆగ్రహం ప్రశ్నిస్తే అరెస్టులా? గౌని ఐలయ్య

**మున్నేరు ప్రాజెక్టు భూ సర్వే ను నిలిపివేయాలి.**

**జీవో నెంబర్ 98 రద్దు చేయాలని డిమాండ్.**

**స్థానిక అవసరాలకే మున్నేరు నీటిని ఉపయోగించాలి.**



**డోర్నకల్ఏప్రిల్ 7 సూర్య న్యూస్.** గార్ల, బయ్యారం తదితర మండలాల అవసరాలకు వినియోగించాల్సిన మున్నేరు జలాలను అక్రమంగా లింక్ కాలువ ద్వారా పాలేరు వైపు తరలించడం అన్యాయమని, దీనిపై ప్రశ్నించిన జలసాధన కమిటీ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య తీవ్రంగా విమర్శించారు. మున్నేరు జలసాధన కమిటీ నాయకుల అరెస్టులను ఖండిస్తూ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గార్ల మండలంలో వందలాది మంది పోలీసులను మోహరించి, తెల్లవారుజాము నుంచే కమిటీ నాయకులను అరెస్టు చేసి, బలవంతంగా ప్రాజెక్టు భూ సర్వే నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలు అందక ఎడారిగా మారిన పరిస్థితుల్లో, స్థానిక అవసరాలకు మున్నేరు నీటిని వినియోగించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరించిందని ఆయన అన్నారు. ఒకవైపు కృష్ణా, గోదావరి జలాలతో సమృద్ధిగా ఉన్న పాలేరు ప్రాంతానికి మున్నేరు నీటిని మళ్లించడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర మంత్రులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నీటి వనరులను తమ ప్రాంతాలకు మళ్లిస్తున్నారని ఆరోపించిన ఆయన, గిరిజన ప్రాంతాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. జీవో నెంబర్ 98ను తక్షణమే రద్దు చేసి, గార్ల, బయ్యారం, డోర్నకల్ మండలాల అవసరాలకు మున్నేరు జలాలను వినియోగించాల్సిందిగా డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన జలసాధన కమిటీ నాయకులు గంగావత్ లక్ష్మణ్, జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు, కందునూర్ శ్రీను, కట్టబోయిన శ్రీను తదితరులను వెంటనే విడుదల చేయాలని, ప్రాజెక్టు భూ సర్వేను తక్షణమే నిలిపివేయాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై గవర్నర్ జోక్యం చేసుకొని జీవో 98ను రద్దు చేయించేలా చర్యలు తీసుకోవాలని గౌని ఐలయ్య విజ్ఞప్తి చేశారు.

## డిసిసి ఉపాధ్యక్షులు యాదయ్యను సన్మానించిన ఎమ్మెల్యే



**జడ్చర్ల ఏప్రిల్ 7 సూర్య న్యూస్** పార్టీ కోసం పనిచేసే కార్యకర్తను పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. డిసిసి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్యను మంగళవారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన పోలేపల్లి యాదయ్య మాట్లాడుతూ పార్టీ తనను గుర్తించి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పడం పట్ల డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలకు ఈ సందర్భంగా పోలేపల్లి యాదయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలకు నిధులు మంజూరు

**రామగిరి ఏప్రిల్ 07 సూర్య న్యూస్:-** మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఈ నెల 11న సింగరేణి వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు యాజమాన్యం నిధులు (బడ్జెట్) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 15 ఏరియాలలో నిర్వహించనున్న ఈ వేడుకలకు రూ 3.40 లక్షల నిధులు మంజూరు చేసింది. వీటిలో నైని ఒడిశాలో రూ 10 వేలు, హైదరాబాద్ కార్యాలయంలో, జైపూర్ లోని ఎస్టిపిపిలో వేడుకల నిర్వాణ కోసం రూ 15 వేల చొప్పున, కొత్తగూడెం, కార్పొరేట్ కార్యాలయం, సత్తుపల్లి, ఎల్లందు, మణుగూరు ఆర్జీ 1, ఆర్జీ 2, ఆర్జీ 3 ఏపీఏ, భూపాలపల్లి, మందమరి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ఏరియాలలో ఒక్కొక్క ఏరియాకు రూ 25 వేల చొప్పున నిధులు మంజూరు చేస్తూ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ONE FAMILY. ONE VISION. ONE MISSION
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
SCCL

# హనుమకొండలో అడ్వాన్స్‌డ్ సిపిఆర్ అవగాహన కార్యక్రమం



**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 7 సూర్య న్యూస్:-** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం హనుమకొండ లోని శ్రీనివాస్ హార్ట్ సెంటర్ లో డాక్టర్ రామక శ్రీనివాస్ ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ సిపిఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ సంవత్సరం థీమ్ "టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్." (ఆరోగ్యం కోసం కలిసి నిలుద్దాం శాస్త్రాన్ని ఆదరిద్దాం) అని వివరించారు. అపస్మారక స్థితిలో గుండె ఆగినప్పుడు సిపిఆర్ పద్ధతుల ద్వారా ప్రాణాలను ఎలా రక్షించవచ్చో డాక్టర్ రామక శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.అలాగే ఈ సంవత్సరం థీమ్‌కు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో అడ్వాన్స్‌డ్ సిపిఆర్‌ను ఎలా అమలు చేస్తే రోగిని రక్షించవచ్చో ఆధునిక మానికిన్ ద్వారా ప్రజలకు ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రామక శ్రీనివాస్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ప్రజలందరూ శాస్త్రీయ పద్ధతులను అనుసరించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, శ్రీనివాస్ హార్ట్ సెంటర్ డాక్టర్ రామక శ్రీనివాస్, జి. శివ కుమార్, శ్రీధర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బాలిక చిత్రం యూనిట్



**హనుమకొండ టౌన్ ఏప్రిల్ 7 సూర్య న్యూస్:-** బెంగుళూరు మహానగరంలో బాలిక అను చిత్రం వరంగల్ నగరంలో షూటింగ్ జరుపుకుంటున్న సందర్భంగా హీరోయిన్ శృతిక అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం అమ్మవారి శేష వస్త్రాన్ని బహుకరించిన భద్రకాళి దేవస్థానం.ఈ కార్యక్రమంలో అర్చకులు పార్నంది నరసింహమూర్తి, ధర్మకర్త తొనుపునూరి వీరన్న, సీనియర్ అసిస్టెంట్ కూచన హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంపల్లి తండాలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సిరోల్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** సిరోల్ మండలం లోని సక్రాం నాయక్ తండ లో మంగళవారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా. రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు బానోత్ బాలాజీ నాయక్ చేతుల మీదుగా వార్డు సభ్యుడు బాధవత్ రాములు, భూక్యా సక్రు, బానోత్ ఆశ లక్ష్మణ్, గ్రామ పెద్దలు, తదితరుల సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా బానోత్ సుజాతకు రూ.19,500, బాధవత్ కౌసలికి రూ.21,500, బోడ చంద్రుకు రూ.34,500, లకావత్ నరేందర్‌కు రూ.19,000, బాధవత్ సుశీలకు రూ.52,500 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.



## విమల్ చౌదరిని అభినందించిన.. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల ఏప్రిల్ 7 సూర్య న్యూస్** వ్యాపారవేత్త విమల్ చౌదరి సేవలు భేష్ అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపూర్ మండలం మోత్కులకుంట తండా గ్రామపంచాయతీలో తన సొంత ఖర్చులతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయడం పట్ల విమల్ చౌదరిని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అభినందించారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ తో పాటు విద్యార్థులు కంప్యూటర్ శిక్షణలో రాణించాలని వారికి కంప్యూటర్ కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి దాతలను ప్రోత్సహించాలని విద్యాభివృద్ధికి కృషి చేసిన విమల్ చౌదరిని అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విమల్ చౌదరితో కలిసి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గీతా కృష్ణ నాయక్ కాంపౌండ్ వాల్ కు భూమి పూజ చేశారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక



# బాధితుడికి న్యాయం పోలీసు కర్తవ్యం



**వలిగొండ ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం చేయడం పోలీస్ శాఖ బాధ్యతని మరోసారి రుజువయింది. పోలీస్ స్టేషన్ కు వెళ్లలేని స్థితిలో ఉన్న బాధితుని వద్దకే పోలీస్ శాఖ వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సంఘటన వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన ఉడత నరసింహా ను అదే గ్రామానికి చెందిన మర్రి చంద్రయ్య కర్రతో గాయపరచగా చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని రేణుకాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నాడు. బాధితుడు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయలేని పరిస్థితిలో ఉండడంతో వెంటనే స్పందించిన పోలీసులు బాధితులు వద్దకు వెళ్లి వివరాలను సేకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితుడికి మనోధైర్యాన్ని కల్పించారు. పోలీసులు ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలు బాధితులకు మనోధైర్యాన్ని కల్పిస్తున్నాయి. ఈ సంఘటనపై మండల ప్రజలు పోలీస్ శాఖ తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాధితుడు వద్ద సమాచారంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వారిలో ఏఎస్ఐ జాఫర్, టెక్ టీం కానిస్టేబులు అనిల్, శంకర్, మహిళా కానిస్టేబుల్ సింధు తదితరులు ఉన్నారు.

# ఎస్ ఎస్ సీ స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ విడుదల చేయాలని ఉపాధ్యాయుల ధర్నా

**కరీంనగర్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** జాక్టో, టీటీజాక్, యూ ఎస్ పి సీ ల ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సీ స్పాట్ కు హాజరైన ఉపాధ్యాయులు రాజన్న సిరిసిల్ల జిల్లా స్పాట్ క్యాంపులో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పెండింగ్ రెమ్యునరేషన్ వెంటనే విడుదల చేయాలని, కుల గణన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఎస్ఎస్సి రెమ్యూనరేషన్ పెంచాలని వివిధ ఉపాధ్యాయ సమస్యలపై ధర్నా నిర్వహించి, అనంతరం అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్ కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు, ఎడ్ల కిషన్, రేవోజు సదానందం, మొగిలి లక్ష్మణ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, విక్కుర్తి అంజయ్య గౌడ్, గోల్కొండ శ్రీధర్, బోయన్నగారి నారాయణ, చైతన్య,రవి, మహేందర్, రాజు, పలువురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం..

## మోత్కులకుంట సర్పంచ్ గీతాకృష్ణ నాయక్

## దాత విమల్ చౌదరిని సన్మానించిన సర్పంచ్



**జడ్చర్ల ఏప్రిల్ 7 సూర్య న్యూస్** రాజాపూర్ మండలంలోని మోత్కులకుంట తండా గ్రామపంచాయతీ లో గల ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్, విద్యార్థులకు నూతన కంప్యూటర్, అలాగే గ్రామపంచాయతీ కి మురుగు కాలువ కోసం అవసరం పడగా 180 గజాల స్థలాన్ని బహూకరించిన వ్యాపారవేత్త విమల్ చౌదరి సహకారం మరువలేనిదని మోత్కులకుంట తండా గ్రామ సర్పంచ్ గీతా కృష్ణ నాయక్, ఉపసర్పంచ్ జగన్ నాయక్, వార్డు సభ్యులు తండావాసులు హర్షం వ్యక్తం చేస్తూ విమల్ చౌదరి సహకారానికి సలామ్ చేస్తున్నారు. ఇలాంటి దాతలు ముందుకు వస్తే గ్రామాలు అభివృద్ధి పథంలో నడవడం ఖాయమని ఈ సందర్భంగా విమల్ చౌదరికి సర్పంచ్ గీతాకృష్ణ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం పాఠశాల కాంపౌండ్ వాల్ కంప్యూటర్ అందజేయడం పట్ల విమల్ చౌదరికి సర్పంచ్ గీతాకృష్ణ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# నాడు మున్సిపాలిటీ.. నేడు కార్పొరేషన్.. మారని పంచముఖ కాలనీ కష్టాలు



**మహబూబ్ నగర్ టౌన్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-**

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా ప్రమోషన్ పొందింది. హోదాలు మారాయి, పాలకులు మారారు, కానీ పంచముఖ కాలనీ తలరాత మాత్రం మారలేదు. వీవీఐపీలు నివసించే ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఈ కాలనీలో రోడ్ల పరిస్థితి చూస్తుంటే మనం అసలు అభివృద్ధి చెందిన నగరంలోనే ఉన్నామా? లేక ఏదైనా మారుమూల అడవిలో ఉన్నామా? అన్న అనుమానం కలగక మానదు.

**కౌన్సిలర్.. గెలిచాక కాలనీని మర్చిపోయారా..?** గతంలో మున్సిపాలిటీ ఉన్నప్పుడు ఇదే వార్డుకు మూసా నరేందర్ కౌన్సిలర్‌గా ఉండేవారు. ఇప్పుడు కార్పొరేషన్ అయ్యాక కూడా మళ్లీ ఆయనే గెలిచారు. అప్పుడు చెప్పిన సమస్యలే ఇప్పుడు కూడా విన్నవిస్తుంటే, ఆయనకు కనీసం చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరం. "ఓట్లు వేయించుకోవడం తెలుసు కానీ.. రోడ్లు వేయించడం తెలియదా?" అని కాలనీ వాసులు నిలదీస్తున్నారు.

**రైల్వే ఉద్యోగి శ్రీనివాసులు ఆవేదన (అధికారుల మొద్దునిద్ర)..** సౌత్ సెంట్రల్ రైల్వేలో పనిచేస్తూ, సమాజంపై అవగాహన ఉన్న ఏ.శ్రీనివాసులు స్వయంగా ఒక బాధితుడిగా మారి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో మున్సిపల్ కమిషనర్, ఏఈకి స్వయంగా విన్నవించినా, వారు కనీసం స్పందించిన పాపాన పోలేదు. మేము పన్నులు కడుతున్నది అధికారుల జీతాల కోసమా? లేక మా కాలనీ సౌకర్యాల కోసమా? అని ఆయన సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**నరకప్రాయంగా రహదారులు..** ఫోటోలో కనిపిస్తున్న విధంగా రోడ్డంతా మట్టి దిబ్బలు, రాళ్లతో నిండిపోయింది. వర్షం వస్తే ఈ దారి బురదమయంగా మారి చిన్న పిల్లలు, వృద్ధులు నడవలేక నరకం చూస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ



అస్తవ్యస్తంగా ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏవైనా ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరిది?

**హెచ్చరిక..** ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్ తక్షణమే స్పందించి ఈ రహదారిని పునరుద్ధరించాలి. లేని పక్షంలో కాలనీ వాసులందరినీ ఏకం చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు.

# గార్లలో అణచివేతపై మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఫైర్.

## లింక్ కెనాల్ సర్వేపై ఉద్రిక్తత అరెస్టుల వెంటనే విడుదలకు డిమాండ్.



**డోర్నకల్ఏప్రిల్ 7 సూర్య న్యూస్ :-** గార్ల మండలంలో లింక్ కెనాల్ సర్వే నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రభుత్వం చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిలపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమె ఖండించారు. ప్రజలు "లింక్ కెనాల్ వద్దు మున్నేరు ప్రాజెక్టే ముద్దు" అంటూ ఏకగ్రీవంగా ఉద్యమం చేస్తుంటే, వారి గళాన్ని అణచివేయడం సరైంది కాదని ఆమె విమర్శించారు. వెంటనే అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, లింక్ కెనాల్ సర్వే పనులను నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం అణచివేత విధానాలను కొనసాగిస్తే గార్ల నుంచే ప్రారంభమయ్యే ప్రజా ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని సత్యవతి రాథోడ్ హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, స్థానిక అవసరాలకు అనుగుణంగా మున్నేరు ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని ఆమె సూచించారు.

# మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్-ప్రెసిడెంట్‌గా గుగులోతు రవి నియామకం.

## మరిపెడ మండల కాంగ్రెస్ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు.



**డోర్నకల్ ఏప్రిల్ 7 సూర్య న్యూస్ :-** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో మహబూబాబాద్ జిల్లా కమిటీ వైస్-ప్రెసిడెంట్‌గా గుగులోతు రవి నియమితులైన సందర్భంగా మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తించి ఈ పదవి లభించిందని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరిచే దిశగా గుగులోతు రవి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని కోరుకున్నారు.

# హైడ్రా అధికారుల మౌనం.. చర్యలపై అనుమానాలు?

**ఫిర్యాదు తర్వాత కూడా స్పందన శూన్యం**

**ఇది సమస్య పరిష్కారం కోసం ఆలస్యం చేస్తున్నారా?**

**లేక వసూళ్ల కోసం కొత్త పద్ధతి అనుసరిస్తున్నారా?**

**ప్రజల ప్రాణ భద్రతకు ఫైర్ సేఫ్టీ వంటి కీలక అంశాలపై అధికారులు నిర్లక్ష్యం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :- :** ప్రజల భద్రతకు సంబంధించిన ఫైర్ సేఫ్టీ అంశంపై సంబంధిత శాఖలను పలుమార్లు సంప్రదించినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత భవనం 15 మీటర్లకు పైబడిన ఎత్తులో ఉన్నందున హైడ్రా శాఖను సంప్రదించాలని ఫైర్ డిపార్ట్‌మెంట్ సూచించినట్లు సమాచారం. దీనిపై ఫిర్యాదుదారులు హైడ్రా అధికారిని, ముఖ్యంగా ప్రవీణ్ ని సంప్రదించగా, "ఇతర పనుల్లో బిజీగా ఉన్నాము, త్వరలోనే స్థల పరిశీలన చేపడతాము" అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కొద్ది రోజుల క్రితం సోమవారం అకస్మాత్తుగా ఫోన్ చేసి


సూర్య
24 Feb 2026 - Page 8
ఫైర్ ఎన్.ఓ.సి లేకుండా కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ కార్యకలాపాలు


సూర్య
06 Apr 2026 - Page 1
అధికారుల మౌనం వెనుక అవినీతి నీడా?
రోజులు గడిచినా తనిఖీలు లేవు
ప్రజల్లో తీవ్ర ఆగ్రహం
ప్రజలలో విశ్వాసం కోల్పోతున్న అధికారులు
ఆసుపత్రులు, వాణిజ్య భవనాల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలులో లేవన్న ఆరోపణలు

"లోకేషన్ స్పష్టంగా తెలియడం లేదు, దయచేసి లోకేషన్ పంపండి" అని కోరినట్లు సమాచారం. వెంటనే సంబంధిత స్థల వివరాలు, లోకేషన్ పంపించినప్పటికీ, ఆ తరువాత ఎలాంటి చర్యలు తీసుకున్నారనే విషయంపై స్పష్టత లేకపోవడం ప్రశ్నలు రేకెత్తిస్తోంది. దీంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. "ఇది సమస్య పరిష్కారం కోసం ఆలస్యం


సూర్య
11 Mar 2026 - Page 8
అనుమతులు లేకుండా నడుస్తున్న ఆసుపత్రుల పై ప్రశ్నలు? అధికారులు మౌనం ఎందుకు?

చేస్తున్నారా? లేక వసూళ్ల కోసం కొత్త పద్ధతి అనుసరిస్తున్నారా?"

అనే సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవు తున్నాయి. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన ఫైర్ సేఫ్టీ వంటి కీలక అంశాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యల నివేదికను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఫిర్యాదుదారులు..** "సైట్ ఇన్స్పెక్షన్ జరిగిందా? ఏమైనా నోటీసులు జారీ చేశారా? చర్యల నివేదిక ఏమిటి?" అని పలుమార్లు అడిగినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి సమాధానం రాలేదని, ఫోన్ కాల్స్‌కు స్పందించడంలేదని ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి వెళ్లినా అధికారులు అందుబాటులో లేరని చెబుతున్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా కొప్పుల ఉమారెడ్డి నియామకం



**సీరోలు ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యురాలిగా (సెక్రటరీగా) సీరోలు మండలం కాంపల్లి గ్రామానికి చెందిన కొప్పుల ఉమారెడ్డి భర్త వెంకటరెడ్డి నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం జిల్లాలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారగా, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కొప్పుల ఉమారెడ్డి గతంలో నుంచి కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ నాయకత్వానికి విశ్వసనీయంగా నిలిచినందుకు గాను ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా ఉమారెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జిల్లా సెక్రటరీగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా, డోర్నకల్ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

# కొంపల్లిలో చలివేంద్రం ప్రారంభించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధుసూదన్

**కొంపల్లి ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** కొంపల్లి పరిధిలోని సంకల్ప ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, మేడ్చల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కొంపల్లి బస్ స్టాప్ లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానికులకు నీళ్లు పంపిణీ చేశారు. అనంతరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఇలాంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. సమాజ సేవలో భాగంగా ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేసిన పెద్ద బుద్ధుల సతీష్ కు అభినందించారు..ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు, బీజేపీ జిల్లా నాయకులు శివాజీ రాజు, అశోక్, జీవన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సువర్ణ సాగర్, సంకల్ప్ ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్ గౌడ్, ఉప్పరి మహేందర,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కెవి ప్రసాద్ ను సన్మానించిన న్యాయవాదులు.



**ఆలేరు ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** ఆలేరు పట్టణ కేంద్రంలోని మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొంత వెంకటేశ్వర్ ప్రసాద్ గౌడ్ ను ఘనంగా శాలువతో, పూలమాలలతో సన్మానించిన ఆలేరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జూకంటి రవీందర్, సీస శ్రీనివాస్ గౌడ్, వన్నమరాజు, తోటకూరి రాజు యాదవ్, రావుల రవీందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఎండి కురిష్ద్ పాషా, వి,వి గౌడ్, వంగరి శివకుమార్, మెరిగాడి, కృష్ణ, భీమ గాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 1.112 కేజీల గంజాయి పట్టివేత





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు ఒరిస్సా ప్రాంతం నుంచి ఒక వ్యక్తి గంజాయిని పట్టుకొని వస్తున్నాడనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ బీ టీం సీఐ బిక్షారెడ్డి, ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒరిస్సా రాయఘడ్ ప్రాంతానికి చెందిన సుబోద్ అనే వ్యక్తి వద్ద 1.112 కేజీల గంజాయిని పట్టుకున్నారు. నిందితుడిని, గంజాయిని ఘట్కేసర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించమని సీఐ తెలిపారు. ఇదే టీమ్ మరో కేసులో బాగ్ అంబర్‌పేట్ ప్రాంతంలో 209 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బిక్షారెడ్డి తెలిపారు.

# గాజులరామారం సర్కిల్లో మెగా హెల్త్ కాంప్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 33వ రోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సైబరాబద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని గాజులరామారం సర్కిల్లో మెగా హెల్త్ కాంప్ నిర్వహించడం జరిగినది. ఆ కార్యక్రమం లో భాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించి పారిశుధ్య కార్మికులకు , ఎంటమాలజీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగినది. ఈ హెల్త్ కాంప్ లో గాజులరామారం సర్కిల్ పారిశుధ్య కార్మికులు, ఎంటమాలజీ సిబ్బంది, అందరూ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మొత్తం 141 మందికి పరీక్షలు చేయడం జరిగినది అని గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.




# నూతన వార్డు సభ్యులకు శిక్షణ




**ఆలేరు ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో ఎన్నికైన వార్డు సభ్యులకు ఐదు రోజులు శిక్షణా కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి అనురాధ హాజరై మాట్లాడుతూ శిక్షణ వార్డ్ సభ్యులకు తమ కార్యాచరణలో ఎంత తోడ్పడుతూఉందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు భోగ గణేష్, ఎండి అల్తాఫ్, పవన్ కుమార్, సాయికుమార్ వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చారు.

# అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సన్మానించిన మున్సిపల్ చైర్మన్



**ఆలేరు ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల భాస్కర్ రావు ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపాలిటీ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్. ఈ సందర్భంగా వారు అతను ఒక కలెక్టర్ ని శాలువాతో సత్కరించి, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రసాదం అందజేశారు. ఆలేరు పట్టణ మున్సిపల్కేంద్రం షష్యశ్యామలంగా అభివృద్ధి చెందాలని, నాగేశ్వరరావు చైర్మన్ బీజన బాలమణి భాస్కర్క కృతజ్ఞతలు తెలిపారు.

# తూర్పు కార్తీక్ స్వేరోకు దళిత రత్న అవార్డు



**శంకర్‌పల్లి ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మియాఖాన్ గడ్డ గ్రామానికి చెందిన తూర్పు కార్తీక్ స్వేరోకు 'దళిత రత్న' అవార్డును ప్రదానం చేశారు. కో-చైర్మన్ డి. సుదర్శన్ బాబు మరియు ఇతర ప్రముఖులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్తీక్ స్వేరో మాట్లాడుతూ, ఈ గౌరవం తన బాధ్యతను పెంచిందని, 'పే బ్యాక్ టు సొసైటీ' నినాదంతో సమాజ సేవలో మరింతగా పనిచేస్తానని తెలిపారు. ఈ అవార్డును తన గ్రామానికి, తోటి కార్యకర్తలకు అంకితం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని అభినందించారు.

# అక్రమ ఇంటి నిర్మాణాలంటు జరిమానాలు వేసి మున్సిపల్ సిబ్బంది వసూలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** అక్రమ ఇంటి నిర్మాణాలంటు జరిమానాలు వేసి మున్సిపల్ సిబ్బంది వసూలు చేస్తున్న టాక్స్ ల గురించి స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నీ కలిసిన గాజులరామారం లోని వల్లభ బాయ్ పటేల్ నగర్ అసోసియేషన్ సభ్యులు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అనేక ప్రాంతాలలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది వారు వివిధ ప్రాంతాలలో గత 20 సంవత్సరాల క్రితం జిహెచ్ఎంసి నుండి అన్ని నిర్మాణ అనుమతులు పొంది నిర్మించుకున్న ఇళ్లకు ప్రస్తుతం మున్సిపల్ అధికారులు ప్రాపర్టీ టాక్స్, అనధికార నిర్మాణం అంటూ జరిమాణాల పేరుతో వేల రూపాయలు మున్సిపల్ సిబ్బంది వసూలు చేస్తున్నారని, ఇంటి యజమానులు ఈ స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వారు ఎదుర్కొంటున్న ఈ సమస్యల గురించి విన్నవించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని వివిధ బస్తీలు కాలనీలలో అప్పటి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల తో

అన్ని నిర్మాణ అనుమతులు పొంది నిర్మించుకున్న ఇళ్లకు వెళ్లి ఇష్టారీతిన వసూలు చేస్తున్న ప్రాపర్టీ టాక్స్, అనధికార నిర్మాణాలంటూ ఇంటి యజమానులను మున్సిపల్ సిబ్బంది వెళ్లి బలవంతంగా వసూలు చేయడం మంచిది కాదని, తక్షణమే వాటిని సవరించాలని కోరుతూ, తాను తక్షణమే సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడుతానని, అదేవిధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సాయం



**అలియాబాద్ ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్పేట్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి ఏడవ వాడు కౌన్సిలర్ గద్దె వెంకటేష్ ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. విగ్రహ ఏర్పాటుకు రూ.5,000 నగదు సహాయం అందజేశారు.

# ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలి





## రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి

## పోషక విలువల గల ఆహారం తీసుకోవాలి

## న్యూ టౌన్ చారిటబుల్ ట్రస్ట్

## బృందానికి అభినందనలు

**హైదరాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది రోజంతా కంప్యూటర్ల ముందు పనిచేయడం, ఎక్కువ సమయం కూర్చుని విధులు నిర్వర్తించడం వల్ల హైపర్‌టెన్షన్, మధుమేహం, థైరాయిడ్, కంటి సమస్యలు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. విధుల నిమిత్తం వైద్య పరీక్షలకు సమయం కేటాయించడం కష్టమవుతున్న నేపథ్యంలో ఇలాంటి శిబిరం నిర్వహించడం అత్యంత అవసరమని అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచనల మేరకు న్యూ టౌన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉచితంగా చేపట్టిన కోసం ఎన్ టి సి పి చైర్మన్ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. న్యూ టౌన్ చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన డా. ఫరాజ్ ఫర్షిష్తా మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపించబడిన 1948 సంవత్సరాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం అనేది కేవలం శారీరక స్థితి మాత్రమే కాకుండా మానసిక, సామాజిక సౌఖ్యం కూడా కలిగి ఉండాలని అన్నారు. మంచి పోషక విలువలు గల ఆహారాన్ని ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా తీసుకోవాలని, అందరికీ ఆరోగ్యకర జీవనం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగి క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలని అన్నారు.

ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, కంటి పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయం ద్వారా ఛాతీ ఎక్స్-రే సదుపాయం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ శిబిరంలో 180 మంది వరకు అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొని రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, కంటి చూపు, రక్త పరీక్షలు అలాగే ఎక్స్-రే పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జ్యోతి, లా ఆఫీసర్ శ్రీధర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయలక్ష్మి, డా. చల్లా దేవి (జిల్లా క నియంత్రణ అధికారి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లో కుల మతాలకు అతీతంగా పండగలు కలిసి చేసుకోవడం ఆనందం : దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** బాచుపల్లి లోని హజ్రత్ జితే పీర్ దర్గా గంధ మహోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోని ఎన్టీఆర్ నగర్, కేటీఆర్ నగర్ కాలనీల నుండి ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ర్యాలీగా వెళ్లి చాదర్ సమర్పించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శాండల్ షరీఫ్ ముబారక్ ఉత్సవాలకు వెళుతున్న ముస్లిం సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. మన డివిజన్ లో కుల మతాలకు అతీతంగా అందరూ అన్ని పండగలు కలిసి చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, సమ్మద్, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, బాబాన్, గౌస్, ఖలీమ్, నాగరాజు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయంగా అనిశ్చితి ఒడిదుడుకుల్లో స్టాక్ మార్కెట్లు

అంతర్జాతీయ పరిస్థితుల అనిశ్చితి, ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం ట్రేడింగ్‌లో కీలక సూచీలు క్షీణించాయి. ఉదయం 9:24 గంటల సమయానికి సెన్సెక్స్ సుమారు 529 పాయింట్లు పడిపోయి 73,576 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 155 పాయింట్లు నష్టపోయి 22,813 వద్ద కొనసాగింది. ప్రారంభ దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా పడిపోవడం గమనార్హం. నిఫ్టీ సూచీలో హిందాల్కో, ఓఎన్‌జీసీ, విప్రో, కోల్ ఇండియా, బజాజ్ ఫిన్సర్వ్ షేర్లు లాభాల్లో నిలిచాయి. మరోవైపు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఎటర్నల్, ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాలను చవిచూశాయి. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువు ముగియడానికి సమయం దగ్గర పడుతుండటంతో గ్లోబల్ మార్కెట్లలో ఉద్రిక్తత నెలకొంది. హర్మూజ్ జలసంధి అంశంపై పరిస్థితులు ఎలాంటి మలుపు తిరుగుతాయోనన్న అనిశ్చితి పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ప్రభావంతో ముడి చమురు ధరలు పెరుగుతూ బ్యారెల్‌కు 110 డాలర్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో రూపాయి విలువ కూడా బలహీనపడి డాలర్‌తో పోలిస్తే 93.07 వద్ద ట్రేడవుతోంది. మొత్తంగా, గ్లోబల్ టెన్షన్స్, చమురు ధరల పెరుగుదల దేశీయ మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ. 8 వేల కోట్లకు పైగా విలువైన షేర్లు అమ్మేశారు. అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందోననే ఆందోళన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తమయ్యారు. ఈ ఆందోళన కారణంగా అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి. మంగళవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో 500 పాయింట్లు కోల్పోయింది. ఆ తర్వాత కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 354 పాయింట్ల నష్టంతో 73,752 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో వేదాంత, హిందాల్కో, ప్రెస్టేజ్ ఎస్టేట్, విప్రో, ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి. జుబిలెంట్ ఫుడ్స్, ఫోర్స్ మోటార్స్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 266 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 563 పాయింట్ల నష్టంతో ఉంది.

# 89 మద్యం బాటిళ్ల పట్టివేత



**సిటీ క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 07 సూర్య న్యూస్ :-** నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ గోవా, ఢిల్లీ ప్రాంతాల నుంచి వస్తుందనే సమచారం మేరకు ఎస్టీఎఫ్ బీ అండ్ డీ టీమ్ సీఐలు బిక్షారెడ్డి, నాగరాజు సిబ్బంది కలిసి మంగళవారం తెల్లవారు జామున పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 89 ఢిల్లీ, గోవా ప్రాంతాలకు చెందిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం బాటిళ్ల విలువ రూ..1.70 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. పట్టుకున్న మద్యం బాటిళ్లను మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించమని సీఐలు తెలిపారు.

EDITED, PUBLISHED AND OWNED BY N.MAHESHWAR REDDY PUBLISHED AT D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYD - 500054, TELANGANA. PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYDERABAD -500 054. RNI TELTEL 2024/90138, CONTACT NO: 8985586689, EMAIL: suryavelugutelanganadesk@gmail.com, Web SITE: www.suryavelugu.com